




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 110 | వెల : 4 | శనివారం 05 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


## హిందువుల రక్షణపై
# దృష్టి పెట్టండి

**– బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన**



**బ్యాంకాక్,ఏప్రిల్ 4:** బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరాారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి మా ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ-యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన,

వివరాలు 2లో

# వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

- రాజ్యసభలోనూ బిల్లు ఆమోదం
- అధికార, విపక్షాల మధ్య వాగ్యుద్ధం
- ఇది ముస్లిం, రాజ్యాంగ వ్యతిరేక బిల్లు అని ప్రతిపక్షాల ఆగ్రహం
- బిల్లుతో లౌకిక స్ఫూర్తికి విఘాతం
- తక్షణమే ఉపసంహరించుకోవాలి
- బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి

2లో



## దేవుడు భూములు దోచుకుంటే
# శిక్ష తప్పదు

**• వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవాన్‌కళ్యాణ్**



**అమరావతి,ఏప్రిల్ 04:** తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజ యం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యా యం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతు

వివరాలు 2లో



2లో

## వికసిత్ భారత్‌యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ

**– కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం**

## శ్రీరామనవమి శోభాయాత్రకు
# భారీ బందోబస్తు

- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు
- సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 04:** నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియు తంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల

వివరాలు 2లో

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

**గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 04:** హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల

వివరాలు 2లో





**హైదరాబాద్, ఏప్రిల్ 04:** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో

వివరాలు 2లో

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# ఎన్. గౌతంరావు

**- ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు**

## గ్రూప్-1 అభ్యర్థులకు సుప్రీంకోర్టు శుభవార్త



**న్యూఢిల్లీ:** గ్రూప్-1 అభ్యర్థులకు సర్వోన్నత న్యాయస్థానం శుభవార్తను అందించింది. 2022లో దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి జారీ చేసిన జివొ 55కు సవరణ తీసుకొస్తూ.. ఫిబ్రవరి 8వ తేదీన తెలంగాణ ప్రభుత్వం జివొ 29ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీనిని రద్దు చేయాలని.. గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు జివొ 29 చెల్లుబాటు పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. ఇప్పటికే టిజిపిఎస్‌సి గ్రూప్-1 జనరల్ ర్యాంకులను విడుదల చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే 1:2 నిష్పత్తిలో సర్టిఫికేట్ల పరిశీలన జరుగనుంది.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగబద్ధతను
# సవాల్ చేస్తాం



2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు-లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీ-ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు- మిస్రీ వెల్లడించారు.

## వికసిత్ భారత్‌యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ

### - కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం



**అమరావతి,ఏప్రిల్ 04:** వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమెంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు. "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్)ను లాస్యప్రియ చదువుకుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స్న అర్థాకుల, ఎం. శివాని లహరి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

(మొదటి పేజీ తరువాయి)



ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తు న్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు

# వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

- రాజ్యసభలోనూ బిల్లు ఆమోదం
- అధికార, విపక్షాల మధ్య వాగ్యుద్ధం
- ఇది ముస్లిం, రాజ్యాంగ వ్యతిరేక బిల్లు అని ప్రతిపక్షాల ఆగ్రహం

- బిల్లుతో లౌకిక స్ఫూర్తికి విఘాతం
- తక్షణమే ఉపసంహరించుకోవాలి
- బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి



**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఏప్రిల్ 4 :** దాదాపు 13 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం రాజ్యసభ ఆమోదం తెలియజేయడంతో వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లు- 2025 శుక్రవారం పార్లమెంట్ ఆమోదం పొందింది. బిల్లుపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాద ప్రతివాదనలు జరిగాయి. ప్రతిపక్షాలు దీన్ని ముస్లిం వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించాయి. ముస్లింలకు చెందిన ఆస్తులను చేజిక్కించుకుని వాటిని కార్పొరేషన్లకు అప్పగించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించాయి. బిల్లుతో లౌకిక, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని, తక్షణమే బిల్లును ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. దురుద్దేశంతోనే ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని, దీన్ని ఉపసంహరించాలని కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఆప్, శివసేన(యూబీటీ)తోపాటు, ఇతర ప్రతిపక్షాలు డిమాండు చేశాయి. 128 మంది సభ్యులు అనుకూలంగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేయడంతో రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందింది. గురువారమే ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు, 2025కి కూడా రాజ్యసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. **కొద్దిమంది ముస్లిమేతరులు ఉన్నంత మాత్రాన..** బిల్లుపై చర్చ సందర్భంగా మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రసంగిస్తూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు బిల్లుపై ముస్లిం సమాజాన్ని భయపెడుతున్నాయని ఆరోపించారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ లక్ష్యంతో అన్ని వర్గాల కోసం ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు. వక్ఫ్ బోర్డు ఓ చట్టబద్ధ సంస్థని, అన్ని ప్రభుత్వ సంస్థల మాదిరిగానే అది కూడా లౌకికవాదంతో పనిచేయాలని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డులో కొద్ది మంది ముస్లిమేతరులు ఉన్నంత మాత్రాన బోర్డు నిర్ణయాల్లో మార్పులు జరగబోవని, పైగా వాటికి విలువ చేకూరుతుందని రిజిజు చెప్పారు. ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లులో జేపీసీ, ఇతర భాగస్వాములు చేసిన అనేక సూచనలను చేర్చామని ఆయన తెలిపారు. **వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు..** వక్ఫ్ సవరణ బిల్లును సవాలు చేస్తూ ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావేద్ శుక్రవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు, 2025పై రాష్ట్రపతి సంతకం చేయవలసి ఉంది. ముస్లింలు, ముస్లిం సమాజానికి చెందిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా వక్ఫ్ బిల్లులోని నిబంధనలను ఒవైసీ తన పిటిషన్‌లో అభివర్ణించారు. **పార్లమెంట్ నిరవధిక వాయిదా...** బడ్జెట్ సమావేశాలకు తెరదించుతూ పార్లమెంట్ ఉభయ సభలు శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. జనవరి 31న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. **మత సామరస్యానికి ప్రతీక తెలంగాణ : సురేశ్‌రెడ్డి,,,** వక్ఫ్ బిల్లుపై దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నదని రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత, ఎంపీ సురేశ్‌రెడ్డి చెప్పారు. ఈ బిల్లు కొన్ని వర్గాలకు నష్టం చేస్తుందన్నారు. బిల్లుపై చర్చలో ఆయన మాట్లాడుతూ.. మైనార్టీ అభివృద్ధి ముసుగులో ఒక వర్గాన్ని ఏకం చేసే కుట్రకు కేంద్రం తెరలేపిందన్నారు. ఈ బిల్లుపై దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర ప్రాంతాల్లోని వక్ఫ్ బోర్డు బాధ్యులను చర్చలకు పిలిచి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బిల్లులో సంస్కరణలు చేయాలని సూచించారు. లేకపోతే భారత లౌకిక, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ఓ సీఎం సర్వే నిర్వహించి విద్యుత్తు, దేవాదాయ శాఖల్లో తీవ్రమైన అవినీతి ఉందని గుర్తించారని తెలిపారు. తదనంతరం అవినీతిని అరికట్టేందుకు పాలనా పరమైన సంస్కరణలు తెచ్చారని చెప్పారు. అదే తరహాలో మైనార్టీల్లో కూడా సంస్కరణలు తేవాలని ఆశిస్తున్నారన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే ముస్లింల జనాభా అధికంగా ఉండే ప్రాంతాల్లో మత ఘర్షణలు, అల్లర్లు జరుగుతాయని అప్పటి సీమాంధ్ర పాలకులు చెప్పారన్నారు. అయితే కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ జరగలేదని, తెలంగాణ లౌకికంగా, ప్రజాస్వామికంగా ఫరిఢవిల్లిందని చెప్పారు. తెలంగాణ కోసం హిందువులు, ముస్లింలు ఏకమై పోరాడినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో దర్గాలకు ముస్లింలు 45 శాతం మంది వెళ్తే.. హిందువులు 55 శాతం మంది వెళ్తారని తెలిపారు. తమ పిల్లలకు పెండ్లిళ్లు కావాలని ప్రార్థిస్తుంటారని పేర్కొన్నారు. ఇప్పుడు వక్ఫ్ బిల్లు తేవడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ముస్లింల దర్గాలకు హిందువులే సాదా బైనామాపై స్థలాలను రాసిచ్చేవారని చెప్పారు. అదానీ వంటి పారిశ్రామిక వేత్తలు దర్గాలను సందర్శిస్తే.. వారిచ్చే విరాళాలతో దర్గాలు అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని, అయితే ఈ వక్ఫ్ బిల్లుతో విరాళాలు ఇచ్చేందుకు వెనుకాడే పరిస్థితి ఉండొచ్చని తెలిపారు. కేంద్రం వెంటనే ఈ వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు.

## దేవుడు భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణల నూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవా బుదారీతనం పెరుగుతుందన్నారు. “బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది” అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తాం


**న్యూఢిల్లీ :** పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 రాజ్యాంగబద్ధతను తాము ‘అతి త్వరలో’ సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ప్రకటించింది. రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలు, నిబంధనలు, పద్ధతులపై మోడీ ప్రభుత్వ ‘దాడులు’ అన్నిటినీ తాము ప్రతిఘటిస్తూనే ఉంటామని కూడా ప్రతిపక్షం తెలియజేసింది. రాజ్యసభ 13 గంటలకు పైగా చర్చ అనంతరం ఆ వివాదాస్పద చట్టాన్ని ఆమోదించిన తరువాత బిల్లుకు శుక్రవారం తెల్లవారు జామున పార్లమెంట్ ఆమోద ముద్ర లభించినట్లు అయింది. ‘వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును మైనారిటీలనే వేధించేందుకు తీసుకువచ్చారన్న భావన కలిగేలా బిల్లుకు సంబంధించి దేశంలో వాతావరణం నెలకొన్నది.లోక్‌సభలో రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత బిల్లును ఆమోదించినప్పుడు అనుకూలంగా 288 వోట్లు, వ్యతిరేకంగా 232 వోట్లు వచ్చాయి. ఇది ఎలా సంభవించింది? అంటే బిల్లులో అనేక లోపాలు ఉన్నాయన్న మాట’ అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ‘ఎక్స్’లో హిందీ పోస్ట్‌లో పేర్కొన్నారు. వివిధ పార్టీల నుంచి వ్యతిరేకత ఉన్నప్పటికీ బిల్లును నిరంకుశంగా తీసుకువచ్చారని దీని నుంచి ఎవరైనా ఊహించవచ్చునని ఆయన అన్నారు. ‘ఈ ‘బలమే సరైనది’



అనేది ఎవ్వరికీ మంచిది కాబోదు’ అని ఖర్గే వ్యాఖ్యానించారు. ‘వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగబద్ధతను ఐఎన్‌సి సుప్రీం కోర్టులో అతి త్వరలో సవాల్ చేస్తుంది’ అని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సంస్థాగత ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ‘ఎక్స్’ పోస్ట్‌లో తెలియజేశారు.‘భారత రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలు, నిబంధనలు, పద్ధతులపై మోడీ ప్రభుత్వ దాడులు అన్నిటినీ మేము ప్రతిఘటిస్తూనే ఉంటాం’ అని రమేష్ తెలిపారు. వక్ఫ్ బిల్లుపై రాజ్యసభలో చర్చలో ప్రతిపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ప్రతిపక్షాలు బిల్లును ‘ముస్లిం వ్యతిరేకం’గాను, ‘రాజ్యాంగవిరుద్ధమైనది’గాను పేర్కొన్నాయి. కాగా, ప్రభుత్వం బిల్లును మైనారిటీ సమాజానికి లబ్ధి చేకూర్చే ‘చరిత్రాత్మక సంస్కరణ’గా అభివర్ణించింది. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 128 మంది సభ్యులు, వ్యతిరేకంగా 95 మంది వోటు వేయగా బిల్లుకు ఆమోదం లభించింది. బిల్లును గురువారం తెల్లవారుజామున లోక్‌సభ 288232 తేడాతో ఆమోదించింది.

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)



అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించి న సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకు ండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హను మాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను

## పచ్చ కర్పూరంతో ఇంటి చిట్కాలు.. ఏయే అనారోగ్య సమస్యలకు ఎలా ఔషధంగా వాడాలంటే..?



హిందువులు పూజలు చేసేటప్పుడు పచ్చ కర్పూరాన్ని వాడుతుంటారు. వాస్తవానికి కర్పూరంలో రెండు రకాలు ఉంటాయి. దేవుడికి హారతి ఇచ్చే కర్పూరం వేరు. పచ్చ కర్పూరం వేరు. దీన్ని తినే కర్పూరం అని కూడా అంటారు. పూజల్లో పచ్చ కర్పూరానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా లక్ష్మీదేవి, వెంకటేశ్వర స్వామి పూజలో పచ్చ కర్పూరాన్ని ఉపయోగిస్తారు. ఆయుర్వేద పరంగా కూడా పచ్చ కర్పూరం ఎన్నో లాభాలను అందిస్తుంది. ఇందులో అనేక ఔషధ విలువలు ఉంటాయి. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. పచ్చ కర్పూరాన్ని బెల్లంతో కలిపి శనగ గింజలంత మాత్రలు చేసి తింటుంటే ఉబ్బసం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది.పచ్చ కర్పూరాన్ని మూత్ర మార్గం లోపలికి ప్రవేశపెడితే మూత్రం సాఫీగా జారీ అవుతుంది. వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే ఇలా చేయాలి. పచ్చ కర్పూరం పొడిని మర్రి పాలతో కలిపి కళ్లకు కాటుక మాదిరిగా పెట్టుకోవచ్చు. దీంతో కళ్లపై ఏర్పడే శుక్లాలు తగ్గిపోతాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. పచ్చ కర్పూరాన్ని ఆవు నెయ్యితో కలిపి గాయమైన చోట, పుండు ఉన్న చోట రాసి కట్టు కడుతుంటే అవి త్వరగా మానుతాయి. చీము, వాపు, ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటాయి. చెవి తమ్మెలకు సంబంధించిన వ్యాధులు, సమస్యలు ఉంటే ముందుగా ఆవు పిడకలను నిప్పుల మీద వేసి ధూపం వచ్చేలా చేసి చెవి తమ్మెలకు తగలనివ్వాలి. తరువాత కర్పూరాన్ని మేక మూత్రంతో కలిపి బాహ్యంగా చెవి తమ్మె మీద ప్రయోగించాలి. దీంతో సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.కడుపు నొప్పికి..పచ్చ కర్పూరాన్ని పొడి చేసి నోట్లో ఉంచుకుని లాలాజలాన్ని మింగుతుంటే అతి దాహం తగ్గిపోతుంది. కర్పూరం నూనెలో దూదిని తడిపి కుష్టు వ్యాధి వల్ల ఏర్పడిన గాయం మీద రాస్తుంటే త్వరగా మానుతుంది. ఒక పెద్ద టీస్పూన్ ఆవ నూనెను వేడి చేయాలి. చిన్న ముక్క కర్పూరం, పావు టీస్పూన్ చందనం పొడిని కలిపి పొత్తి కడుపు మీద మర్దనా చేస్తుంటే కడుపులో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. ఒక పెద్ద టీస్పూన్ కర్పూరం పొడిని అర కప్పు కొబ్బరినూనెలో కలిపి ఛాతి మీద రాసి మర్దనా చేస్తుంటే ఉబ్బసం, ఆయాసం తగ్గుతాయి. ఒక పెద్ద టీస్పూన్ కర్పూరాన్ని అర కప్పు ఆలివ్ నూనెలో కలిపి వేడి చేసి అవసరమైన భాగంలో రాయాలి. దీంతో పుండ్లు ఏర్పడకుండా ఉంటాయి.దగ్గు, జలుబు, జ్వరం తగ్గేందుకు..బ్రాంకైటిస్, జలుబు, జ్వరం, తలనొప్పి సమస్యలు ఉన్నవారు బాగా మరుగుతున్న నీటిలో కర్పూరం కలిపి ఆవిరి పడుతుండాలి. దీంతో ఆయా సమస్యల నుంచి త్వరగా కోలుకుంటారు. చిగుళ్ల వాపు, నోటి దుర్వాసన, చిగుళ్ల నుంచి రక్తం లేదా చీము కారడం వంటి సమస్యలు ఉన్నవారు వేప చెట్టు పట్ట, లవంగాలు, కరక్కాయ పెచ్చుల చూర్ణం, మర్రిచెట్టు లేత ఊడలు, కర్పూరంను 1:1:3:6 నిష్పత్తిలో తీసుకోవాలి. వీటిని బాగా నూరి పొడిచేసి గాలి చొరబడని సీసాలో నిల్వయాలి. దీంతో దంతాలను రోజూ తోముకుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ముక్కునుంచి రక్తం కారటం తగ్గాలంటే చిటికెడు కర్పూరం పొడిని చెంచాడు కొత్తిమీర రసానికి కలపాలి. చిన్న దూది ఉండను దీనిలో ముంచి రెండు ముక్కు రంధ్రాల్లోనూ బిందువులుగా వేసుకోవాలి. దీంతో సమస్య తగ్గుతుంది. ఇలా పచ్చ కర్పూరంతో అనేక ఇంటి చిట్కాలను పాటించవచ్చు. అయితే వైద్యుల సలహా మేరకు దీన్ని వాడుకోవడం మంచిది.

## మన ఆరోగ్యానికి త్రిఫల చూర్ణం చేసే మేలు అంతా ఇంతా కాదు.. దీన్ని ఎలా వాడాలంటే..?



ఆయుర్వేదంలో త్రిఫలాలకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ఉసిరికాయ, కరక్కాయ, తానికాయలనే త్రిఫలాలు అంటారు. మన దేహంలో వాత, పిత్త, కఫ అనే మూడు దోషాల్లో ఉండే హెచ్చు తగ్గుల కారణంగానే అనేక వ్యాధులు వస్తుంటాయని ఆయుర్వేదం చెబుతోంది. అయితే ఈ దోషాలను సమానంగా ఉంచే గుణం త్రిఫలాలకు ఉంది. అందుకనే వీటిని అనేక ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఈ ఫలాలను నేరుగా తీసుకోవచ్చు. లేదా ఈ మూడింటినీ కలిపి పొడి చేసి దాన్ని త్రిఫల చూర్ణంగా కూడా తీసుకోవచ్చు. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. త్రిఫల చూర్ణాన్ని రోజూ ఒక టీస్పూన్ మోతాదులో రాత్రి పూట గోరు వెచ్చని నీటిలో కలిపి తీసుకోవాలి. దీంతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు.త్రిఫల చూర్ణం లివర్‌ను క్లీన్ చేస్తుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతుంది. దీంతో లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. లివర్ వ్యాధులు ఉన్నవారు త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ చూర్ణాన్ని తీసుకోవడం వల్ల నాడీ సంబంధ సమస్యలు సైతం తొలగిపోతాయి. ముఖ్యంగా మెడ, భుజాల నొప్పి ఉన్నవారు ఈ చూర్ణాన్ని తీసుకుంటే ఆయా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోవడం సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకుంటే సమస్త పిత్త దోషాలు పోతాయి. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పేగుల్లోని వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి.గొంతు సమస్యలకు..త్రిఫల చూర్ణాన్ని తీసుకుంటే శ్వాస సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు, గొంతులో గరగర, గొంతులో మంట వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణాశయంలో నులి పురుగులు ఉన్నవారు ఈ చూర్ణాన్ని తీసుకుంటే పురుగులు నశిస్తాయి. ఈ చూర్ణంలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. త్రిఫల చూర్ణాన్ని తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. త్రిఫల చూర్ణాన్ని తింటే జ్వరం తగ్గిపోతుంది. త్వరగా కోలుకుంటారు. జీర్ణాశయం, పేగుల్లో అల్సర్లు ఉన్నవారు ఈ చూర్ణాన్ని వాడితే ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో కఫం అధికంగా ఉన్నవారు త్రిఫల చూర్ణాన్ని తీసుకుంటే కఫం కరిగిపోతుంది. శ్వాస మార్గాలు క్లియర్ అవుతాయి. శ్వాస తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించవచ్చు.ఇలా తీసుకోవచ్చు..త్రిఫల చూర్ణాన్ని రాత్రి పూట పాలు లేదా నీటితో కలిపి తీసుకోవచ్చు. తేనెతో కలిపి కూడా తినవచ్చు. వైద్యుల సలహాను అనుసరించి ఈ చూర్ణాన్ని వాడితే మెరుగైన ఫలితాల ను సాధించవచ్చు. త్రిఫల చూర్ణాన్ని రోజుకు 2 నుంచి 5 గ్రాముల వరకు ఉపయోగించవచ్చు. అయితే కొందరికి ఈ చూర్ణాన్ని తీసుకుంటే మొదటి రెండు మూడు రోజులు విరేచనాలు అయినట్లు ఎక్కువ సార్లు మల విసర్జనకు వెళ్తారు. ఇది సహజమే. కానీ అంతకు మించి ఎక్కువగా సమస్య ఉంటే ఈ చూర్ణాన్ని ఉపయోగించకూడదు. డాక్టర్ సలహా తీసుకుని మాత్రమే త్రిఫలను వాడుకోవాలి. ఇది కొందరిలో అలర్జీలను కలిగించే అవకాశం కూడా ఉంటుంది.

## ఏ వైపు మంచిది?

ఎడమవైపు తిరిగి పడుకోవడం గుండెకు ఎంతో మేలుచేస్తుంది. గుండె ఎడమ వైపునే ఉంటుంది కాబట్టి, అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ వల్ల ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గుండెకు రక్త సరఫరా అవుతుంది. ఫలితంగా గుండెపై ఒత్తిడి తగ్గిపోతుంది.గురక సమస్య తగ్గాలంటే.. ఎడమవైపు తిరిగి పడుకోండి. శ్వాస తీసుకోవడం కూడా సులభం అవుతుంది.ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లన్నీ పేగుల్లోనే ఉండిపోతాయి.కుడివైపు కన్నా ఎడమవైపు తిరిగి పడుకున్నప్పుడే.. అవన్నీ సులభంగా కిందికి వెళ్లిపోతాయి.ఇక ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల.. వీపు,నడుము, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. మంచి నిద్ర పడుతుంది.ముఖ్యంగా.. గర్భిణులు ఇలా పడుకోవడం వల్ల పిండానికి రక్త ప్రసరణ మెరుగవుతుంది.

# వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి







**మెరుగైన వైద్య సేవలు అందించాలి.**
**వైద్యులు దేవులతో సమానం.**
**వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04**పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగుల కు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లా లో పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , మెడికల్ ఆఫీసర్స్,ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా వైద్య నిపుణులు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్,సిబ్బందితో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యం పై పి హెచ్ సి ల వారిగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్ళుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారని తెలిపారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్ళతో సమానమని, వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు.జిల్లాలో ములుగు,ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రి లో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబుతనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలనే అన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి 108 సిబ్బంది 15 నిమిషాలలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించాలని అన్నారు.ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని,ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించుకుని జిల్లాలో చేయవలసిన సేవలను సమీక్షించుకోవాలని జిల్లా అధికారులను సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమకూర్చవాల్సిన మౌలిక సదుపాయాల పై నివేదిక సమర్పించాలని,నిధులను మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు.జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఆప్యాయతతో పలకరించి, మెరుగైన వైద్య సేవలను అందించాలని, సమస్యల పట్ల వారికి ఓపికతో అవగాహన కల్పించి తదుపరి వైద్య సేవల పట్ల వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ లోనే పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయాలి

**ఈ ఆచారం ప్రతి ముదిరాజ్ పాటించాలి.**
**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్.**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04** పుట్టిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయాలని ఈ ఆచారాన్ని ప్రతి ముదిరాజ్ పాటించాలని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.

ఇటీవల కాలంలో మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమా నరేష్ ,లావణ్య దంపతులకు,ములుగు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ ల ద్వారా తెలుసుకున్న మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ములుగు జిల్లా బాధ్యుల ఆధ్వర్యం లో ఈరోజు హాస్పిటల్ లో భూమా నరేష్ ,లావణ్య ముదిరాజ్, కుటుంబ సభ్యులను పలకరించి, బాబు ను ఎత్తుకుని పేరు పెట్టి, ఆ పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేసి, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని దీవించి, శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలా పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయడం వలన మన బలం, బలగంతో పాటు ఐక్యతకు నాంది అవుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ముదిరాజ్ చేపట్టాలని అన్నారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ములుగు జిల్లా నుండే చేపట్టడం శుభ పరిణామం అని, ములుగు జిల్లాలో ముదిరాజ్‌ల ఐక్యతకు కృషి చేస్తామని అన్నారు అనంతరం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ,లావణ్య దంపతులు మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, పోలుదాసరి రాము, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోక్ ముదిరాజ్, రాజేందర్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క







**నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం**
**వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**
**వర్షం వలన నష్టపోయిన పంటను అంచనా వేసి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు**
**వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫోన్ చేసి జరిగిన నష్టం గురించి వివరించి తక్షణ నష్ట పరిహారం కావాలని కోరారు**
**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, జరిగిన పంట నష్టానికి నష్ట పరిహారం అందిస్తాం, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 04** :గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షం వలన గోవింద రావుపేట మండలంలోని అమృతండ, లక్ష్మీపూర్, కర్లపల్లి, చంద్రుతండా గ్రామల్లోని కోతకు వచ్చిన వరి పంట వడగండ్ల వానకు ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని, నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి వెంటనే వ్యవసాయ అధికారులకు పంట నష్టం అంచనా వేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ చేసి జరిగిన పంట నష్టం గురించి వివరించి తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అఘోరీ లవ్ స్టోరీలో ఊహించని మలుపు.. పోలీసుల ఎంట్రీతో ప్రేమ కథకు ఎండ్ కార్డ్



**గుజరాత్ :**అఘోరీ – శ్రీవర్షిణి లవ్ స్టోరీ.. ఈ అంశం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఈ కథలో అనేక మలుపులు చోటుచేసుకున్నాయి. శ్రీవర్షిణి, అఘోరీతో కలిసి జీవించాలని నిర్ణయిం చుకుంది. ఈ నిర్ణయం శ్రీవర్షిణి కుటుంబ సభ్యులకు నచ్చలేదు. దీంతో, శ్రీవర్షిణి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల సహాయంతో శ్రీవర్షిణిని ఆమె తల్లిదండ్రులు గుజరాత్ లో పట్టుకున్నారు. శ్రీవర్షిణిని తమ నుంచి బలవంతంగా ఎడదీస్తున్నారని అఘోరీ ఆరోపించారు.శ్రీవర్షిణికి ఏమైనా జరిగినా ఇకపై తనకు సంబంధం లేదని అఘోరీ స్పష్టం చేశాడు. శ్రీవర్షిణి, తమను బలవంతంగా విడదీస్తున్నారని చెబుతోంది. అఘోరీ తో తనది తల్లి కూతురు సంబంధమని శ్రీవర్షిణి తెలిపింది. శ్రీవర్షిణి తల్లిదండ్రులు తమ కూతురి భవిష్యత్తు కోసమే ఇలా చేస్తున్నామని చెబుతున్నారు. అఘోరీ వశీకరణకు గురిచేసాడని ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.ఈ ప్రేమకథలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే. కొన్ని నివేదికల ప్రకారం, శ్రీవర్షిణి తల్లిదండ్రులు తమ కూతురిని అఘోరీ వశీకరణకు గురిచేసాడని ఆరోపిస్తున్నారు. అఘోరీ, శ్రీవర్షిణి తో తనకున్న సంబంధం గురించి సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేశాడు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ప్రేమకథలో అనేక అనుమానాలు, ప్రశ్నలు ఉన్నాయి.పోలీసులు ఈ కేసును ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాలి. సోషల్ మీడియాలో ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అఘోరీకి మద్దతు తెలుపుతుండగా, మరికొందరు శ్రీవర్షిణి కుటుంబ సభ్యులకు మద్దతు తెలుపుతున్నారు. ఈ అంశంపై వివిధ మీడియా సంస్థలు కథనాలు ప్రచురిస్తున్నాయి.

## రోజా రోత మనిషి.. మాట్లాడ్డం వేస్ట్ టీడీపీ



**అమరావతి:**వైసీపీ నాయకురాలు.. ఫైర్ బ్రాండ్ నేత.. మాజీ మంత్రి రోజాపై టీడీపీ సీనియర్ నేత, ప్రస్తుత మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాకు మావాళ్లు చెప్పారు. రోజా రోత వీడియోలు చేస్తుందట. అలాంటి రోత మనిషి గురించి ఏం మాట్లాడ తాం.. మన టైమ్ వేస్ట్ అని వ్యాఖ్యానించారు. తాజాగా.. మీడియాతో మాట్లాడిన.. సంధ్యారాణి.. మాజీ మంత్రి రోజా ప్రస్తావన తీసుకువచ్చారు. రోజా రోత మనిషి.. అని వ్యాఖ్యానించారు.అంతేకాదు.. ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియో గం చేశారని ఆరోపించారు. ఆమెతోపాటు.. శాప్ చైర్మన్ బైరెడ్డి కూడా వాటాలు పంచుకున్నట్టు చెప్పారు. ఆ అవినీతి, అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం కమిటీ వేసిందన్నారు. అయితే.. ఈ విషయం తెలిసి న రోత రోజా(ఇలానే అన్నారు) నీతులు చెబుతోందని.. ఆ మాటలు వింటేనే రోతగా ఉన్నాయని అన్నా రు. రోత మనుషులు రోతగానే మాట్లాడతారని ఎద్దేవా చేశారు.

తల్లికి వందనం పథకంపై వైసీపీ నాయకులకు ముఖ్యంగా రోత రోజాకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నా.. చంద్రబాబు దూర దృష్టితోనే సూపర్ సిక్స్ పథకానికి శ్రీకారం చట్టారని తెలిపారు. ప్రతి ఒక్క మాతృమూర్తికి ఈ పథకాన్ని చేరువ చేసేందుకు తాము బాధ్యత తీసుకుంటాన్నారు. అయితే.. వైసీపీ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని మంత్రి సంధ్యారాణి సూచించారు. అలాగే.. రైతులకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూడా త్వరలోనే అమలు చేసేందుకు ప్రయత్నం కృత నిశ్చయంతో ఉందన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ పేషీలో ప్రమాదం.. హెూంమంత్రి సంచలన నిర్ణయం



**అమరావతి:**ఏపీ సచివాలయంలోని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బ్లాక్ లో జరిగిన అగ్ని ప్రమాదంపై ప్రభుత్వం సీరియస్ గా ఫోకస్ చేసింది. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హెూంమంత్రి అనిత.. మంటలు ఎక్కడ మొదలయ్యాయి? ఎలా వ్యాపించాయని ఆరా తీశారు. సచివాలయంలోని మంత్రులు అంతా ఉండే బ్లాక్ లో ప్రమాదం జరగడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ముందుగా ప్రమాదంపై అధికారులతో సమీక్షించిన అనిత అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించారు.సచివాలయం రెండో బ్లాక్ వద్ద బ్యాటరీ గదిలో వేకువజామున మంటలు వ్యాపించాయని అక్కడి సిబ్బంది హెూంమంత్రి అనితకు వివరించారు. మంటలు చెలరేగిన వెంటనే సచివాలయం భద్రతా విధుల్లో ఉన్న స్పెషల్ ప్రొటెక్షన్ పోలీసులు హుటాహుటిన స్పందించి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారని, ఆ తర్వాత అగ్నిమాపక దళానికి సమాచారమిచ్చారని తెలిపారు. మొత్తం 8 నిమిషాల్లోనే మంటలు అదుపులోకి వచ్చినట్లు వివరించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని హెూంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. మంటలు కారణంగా ఏసీలు, బ్యాటరీలు ధ్వంసమయ్యాయి. పొగలు బ్లాక్ అంతా వ్యాపించాయి.

అయితే ప్రమాదానికి కారణాలు అన్వేషిస్తున్న ప్రభుత్వం.. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు వ్యాపించాయని ప్రాథమికంగా నిర్ధారించినట్లు చెబుతున్నారు. వేసవి వేడి కారణంగా బ్యాటరీ కూడా వేడెక్కి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ప్రమాదాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ సిబ్బందిని రప్పించి డిప్యూటీ సీఎం కార్యాలయ భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. ఫోరెన్సిక్, పోలీసు ద్వారా నివేదిక తెప్పించుకుని తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అదేవిధంగా సచివాలయం మొత్తం ఫోరెన్సిక్ ఆడిట్ జరిపిస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని హెూంమంత్రి అధికారులను ఆదేశించారు.

## విజయసాయి చెప్పాడు.. రాజ్ కసిరెడ్డి ఇరుక్కున్నాడు



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ నేతలకు వరుస ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. ఈ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి బుధవారం ముందస్తు బెయిల్ తిరస్కరించగా, ఈ రోజు మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితుడైన రాజ్ కసిరెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించిన రాజ్ కసిరెడ్డి అలియాస్ కసిరెడ్డి రాజశేఖరరెడ్డిని సాక్షిగా పేర్కొంటూ విచారణకు రావాల్సిందిగా ఏపీ సీఐడీ సీఆర్పీసీ 160 ప్రకారం నోటీసులిచ్చింది. అయితే ఈ నోటీసులను రద్దు చేయాలని ఆయన హైకోర్టు వెళ్లగా, అందుకు ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది.రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి ముందస్తు బెయిల్ తిరస్కరించిన మరునాడే రాజ్ కసిరెడ్డి పిటిషన్ ను హైకోర్టు కొట్టివేయడం చర్చనీయాంశమవుతోంది. ఈ కేసులో సాక్షిగా పరిగణిస్తూ రాజ్ కసిరెడ్డిని విచారణకు రమ్మంటే ఆయన సీఐడీ నోటీసులను కొట్టివేయాలని కోర్టుకు వెళ్లడంపైనా చర్చ జరుగుతోంది. అయితే, సీఐడీ చట్టప్రకారమే నడుచుకుందని వ్యాఖ్యానించిన ఉన్నత న్యాయస్థానం రాజ్ కసిరెడ్డి పిటిషన్ ను తిరస్కరించింది. దీంతో ఆయన సీఐడీ విచారణకు హాజరు కావాల్సివుంటుందని న్యాయవర్గాలు విశ్లేషిస్తున్నాయి.రాజ్ కసిరెడ్డి పిటిషన్ ను తిరస్కరించిన కోర్టు ఆయనకు మరోమారు నోటీసులు ఇవ్వాలని సీఐడీ అధికారులకు సూచించింది. అదేవిధంగా తదుపరి విచారణకు నోటీసు జారీ చేసే ముందు సహేతుకమైన సమయం ఇవ్వాలని కూడా ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలు వైసీపీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# లక్షన్నర సుపారీ, కర్రలతో దాడి..వరుడిని హత్య చేసేందుకు వధువు యత్నం



**పుణె :**పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని తీసుకునే పవిత్రమైన నిర్ణయం. అయితే, పుణెలో జరిగిన ఓ ఘటన, వివాహ బంధంలో ఎంత ప్రమాదం దాగి ఉందో చూపిస్తుంది. పెళ్లి పీటలెక్కాల్సిన వధువు, తన కాబోయే భర్తను హతమార్చడానికి హంతకులను నియమించడం సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రేమ పెళ్లి లో పగ, ద్రోహం, నేరం కలగలసి ఒక భయానక కథను తలపించేలా ఈ ఘటన జరిగింది.పుణెలో పెళ్లికి సిద్ధమైన ఒక వధువు, తన కాబోయే భర్తను హతమార్చడానికి హంతకులను నియమించిన షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో పోలీసులు ఐదుగురిని అరెస్టు చేయగా, ప్రధాన నిందితురాలు మయూరి దంగ్డే పరారీలో ఉంది. మయూరి దంగ్డే, సాగర్ కదమ్‌ల వివాహం మార్చి 12న జరగాల్సి ఉంది. అయితే, ఈ పెళ్లి సంబంధం పట్ల మయూరి అసంతృప్తి వ్యక్తం చేయడంతో వివాహం రద్దయింది. అయినప్పటికీ, మయూరి తన పగ తీర్చుకోవడానికి సాగర్‌పై దాడి చేయించడానికి పన్నాగం పన్నింది.మార్చి 28న సోలాపూర్-పుణె హైవేపై ఖామ్‌గావ్‌లోని హెూటల్ సాయి మిసల్ సమీపంలో సాగర్‌పై కొంతమంది వ్యక్తులు కర్రలతో దాడి చేశారు. మయూరికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ దాడిలో సాగర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై సాగర్ ఫిర్యాదు చేయడంతో యవత్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.విచారణలో ఆదిత్య దంగ్డే (19) అనే వ్యక్తి, మయూరి దంగ్డే, సందీప్ గావ్డేల ఆదేశాల మేరకు తాను, మరో ముగ్గురు కలిసి దాడి చేసినట్లు అంగీకరించాడు. సాగర్‌ను హతమార్చడానికి మయూరి, సందీప్ గావ్డే రూ. 1.50 లక్షలు సుపారీ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో సందీప్ దాదా గావ్డే, శివాజీ రామదాస్ జారే, ఇంద్రభాన్ సఖారాం కోల్పే, సూరజ్ దిగంబర్ జాదవ్ లను పోలీసులు అరెస్టు చేశారు. దాడికి ఉపయోగించిన వాహనం, కర్రలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇన్‌స్పెక్టర్ నారాయణ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ, ఈ దాడికి సంబంధించి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని, పరారీలో ఉన్న ప్రధాన నిందితురాలు మయూరి దంగ్డే కోసం గాలిస్తున్నామని తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన పుణెలో తీవ్ర సంచలనం రేపింది. పెళ్లి పీటలెక్కాల్సిన వధువు, వరుడిపై దాడి చేయించడం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# ఏపీ సచివాలయంలో అగ్ని ప్రమాదం.. చంద్రబాబు రియాక్షన్ ఇదే



**అమరావతి:**రాజధాని అమరావతిలో ఉన్న ప్రధాన సచివాలయంలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. రెండో బ్లాక్‌లో ఉదయం 8-9 గంటల మధ్య చోటు చేసుకున్న ఈ ప్రమాదం అనేక అనుమానాలకు తావిచ్చింది. సచివాలయంలోని రెండో బ్లాక్‌లో బ్యాటరీలు నిల్వ చేసే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్టు అధికారులు తెలిపారు. అయితే.. ఈ విషయాన్ని గుర్తించిన సెక్యూరిటీ సిబ్బంది.. వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఫైర్ సేఫ్టీ సిబ్బంది రంగంలోకి దిగి.. మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే.. ఈ ప్రమాదం వెనుక.. కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతు న్నారు.ఇక, ఈ బ్లాక్‌లో .. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హెూం మంత్రి వంగలపూడి అనిత పేషీలు ఉన్నా యి. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో సిబ్బంది ఎవరూ కార్యాలయం లోపల లేరని ఉన్నతాధికారులు గుర్తించారు. ఇక, ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే తనషెడ్యూల్ మొత్తాన్నీ పక్కన పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబా బు.. సచివాలయానికి వెళ్లారు. అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు. దీనివెనుక వైసీపీ నేతల కుట్ర ఉందని భావిస్తున్నట్టు కొందరు టీడీపీనాయకులు వ్యాఖ్యానించారు. అయితే.. ఆధారాలు లేకుండా చేసే విమర్శలు ప్రజల్లో ఆగ్రహం తెప్పిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధారాలు వచ్చే వరకు దీనిపై వేచి చూడాల్సిందేనని అన్నారు.మరోవైపు.. ఈ బ్లాక్‌లోనే కీలక పత్రాల స్టోరేజీ ఉందని అధికారులు తెలిపారు. గత ఏడాది ఎన్నికల అనం తరం.. వైసీపీ ప్రబుత్వానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన జీవోలకు సంబంధించిన కీలక పత్రాలను ఇక్కడే నిక్షిప్తం చేశామని వివరించారు. ఈ నేపథ్యంలో సదరు పత్రాలను తగలబెట్టేందుకే.. వైసీపీ నాయకులు ఇలా కుట్రలు చేసి ఉంటారని టీడీపీ నాయకులు చెబుతున్నారు. అయితే.. చంద్రబాబు మాత్రం ఈ విషయంలో ఆధారాలు లేకుండా ఎవరూ ఏమీ మాట్లాడవద్దని తేల్చిచెప్పారు.

# మహానటిలా నటిస్తూ హత్యలు చేయిస్తున్నావు : పరిటాలపై తోపుదుర్తి ఫైర్



**అమరావతి:**సత్యసాయి జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్యతో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. హతుడు లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చే మంగళవారం వైసీపీ అధినేత జగన్ వస్తుండటంతో స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. అనుకోని సంఘటనలో లింగమయ్య మరణించాడని, ఆయన మరణంపై తాము బాధపడుతున్నామని చెప్పిన సునీత, వైసీపీ అధినేత జగన్ జిల్లాకు వచ్చి ఒక్క లింగమయ్య కుటుంబాన్నే కాకుండా గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి సోదరుల అరాచకాలకు బలైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తన భర్త పరిటాల రవీంద్ర హత్యతో వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డికి సంబంధం ఉందని సంచలన ఆరోపణలు చేశారు.ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపణకు కౌంటర్ గా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి వీడియో విడుదల చేశారు. తమ పార్టీ అధినేత జగన్ మహెూన్నత వ్యక్తిత్వం కలవాడని, ఆయనపై విమర్శలు చేసే హక్కు ఎమ్మెల్యే సునీతకు లేదని వ్యాఖ్యానించారు. జగన్ కాలిగోటికి కూడా సునీత సరిపోరన్నారు. ప్రజలకు మంచి చేస్తారని మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపిస్తే హత్యా రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లింగమయ్య హత్యతో పరిటాల చాప్టర్ క్లోజ్ అయిందని వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పది నెలలుగా నియోజకవర్గంలో అరాచకాలు, దోపీడీలు చోటుచేసుకుంటున్నట్లు ఆరోపించారు.

ఎమ్మెల్యే సునీత భర్త అందరికీ తెలిసేలా హత్యలు చేయిస్తే, సునీత మాత్రం మహానటిలా నటిస్తూ ముసుగు వేసుకుని నేరాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సునీత పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. మీ దుర్మార్గాలకు సరైన సమాధానం చెబుతామని వ్యాఖ్యానించారు. 2029లో మళ్లీ జగనే సీఎం అవుతారని, అప్పుడు తమ తడాఖా చూపిస్తామన్నారు. తమను బెదిరించలేరని, రాబోయే రోజులన్నీ వైసీపీ పార్టీవే అని గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో జగన్ ను కోల్పోయినందుకు ప్రజలు చింతిస్తున్నారని తోపుదుర్తి తెలిపారు. రాబోయే కాలంలో టీడీపీ నేతలుహత్యలు చేయించిన వారి కుటుంబాలే పరిటాల కుటుంబానకి రాజకీయ సమాధి చేస్తాయని హెచ్చరించారు.

# 1988 లోనే చెప్పాడు.. ఇప్పుడు ట్రంప్ చేసి చూపించాడు..



**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఆయన దశాబ్దాల నాటి టీవీ ఇంటర్వ్యూ ఒకటి మళ్లీ వైరల్ అవుతోంది. 1988లో 'ది ఓప్రా విన్‌ఫ్రే షో'లో ట్రంప్ పాల్గొన్న ఈ క్లిప్‌లో, అమెరికా వాణిజ్య విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. జపాన్, కువైట్ వంటి మిత్రదేశాలు కూడా తమ "న్యాయమైన వాటా" చెల్లించ కుండా అమెరికా ఆర్థిక శక్తిని ఉపయోగించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.ఓప్రా విన్‌ఫ్రే షోలో మాట్లాడుతూ జపాన్ అమెరికా మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. అన్యాయమైన పోటీ కారణంగా అమెరికన్ కంపెనీలు నష్టపోతున్నాయని ఆయన పేర్కొన్నారు."వాళ్లు మన కంపెనీలను నాశనం చేస్తున్నారు" అని జపాన్ వాణిజ్య విధానాలను ఉద్దేశించి ట్రంప్ అన్నారు. అవకాశం వస్తే మిత్రదేశాలు మరింతగా సహకరించేలా చేస్తానని ఆయన స్పష్టం చేశారు."శత్రువుల గురించి వదిలేయండి. శత్రువులతో మనం అంత సులభంగా మాట్లాడలేం - కానీ మన మిత్రదేశాలు మాత్రం తమ న్యాయమైన వాటా చెల్లించేలా చేస్తాను. మనం రుణగ్రస్త దేశంగా మారాం. రాబోయే కొన్నేళ్లలో ఈ దేశానికి ఏదో జరగబోతోంది. ఎందుకంటే మీరు రెండు వందల బిలియన్ డాలర్లు నష్టపోతూ ఉండలేరు. అయినా జపాన్‌ను మన మార్కెట్లలోకి వచ్చి తమ ఉత్పత్తులన్నింటినీ డంప్ చేయడానికి అనుమతిస్తున్నాం. ఇది స్వేచ్ఛా వాణిజ్యం కాదు" అని ఆయన అన్నారు.అంతేకాకుండా, జపాన్ చాలా క్లోజ్డ్ మార్కెట్ అని.., అక్కడ అమెరికన్ కంపెనీలకు పోటీ పడే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని ట్రంప్ అభివర్ణించారు. "మీరు ఇప్పుడే జపాన్‌కు వెళ్లి ఏదైనా అమ్మడానికి ప్రయత్నిస్తే, దాని గురించి మర్చిపోండి. అది దాదాపు అసాధ్యం. అక్కడ దానికి వ్యతిరేకంగా చట్టాలు లేవు, కానీ వాళ్లు దానిని అసాధ్యం చేస్తారు. వాళ్లు ఇక్కడికి వచ్చి తమ కార్లు, వీసీఆర్‌లు అమ్ముకుంటున్నారు, మన కంపెనీలను నాశనం చేస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.- కువైట్, మధ్యప్రాచ్య వాణిజ్యంపై విమర్శలుట్రంప్ మధ్యప్రాచ్యంపై కూడా విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా కువైట్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. అమెరికా సైనిక, ఆర్థిక సహాయం పొందుతున్నప్పటికీ ఆ దేశం తిరిగి సహకరించడం లేదని ఆయన ఆరోపించారు. "కువైట్‌లో పేదవాడు కూడా రాజులా జీవిస్తున్నాడు. అయినా వాళ్లు చెల్లించడం లేదు. వాళ్లు తమ చమురును విక్రయించడానికి మనం అవకాశం కల్పిస్తున్నాం. వాళ్లు సంపాదిస్తున్న దానిలో ఇరవై ఐదు శాతం మనకు ఎందుకు చెల్లించడం లేదు? ఇది ఒక జోక్" అని ఆయన అన్నారు.- ట్రంప్ కొత్త టారిఫ్‌ల నేపథ్యంలో తెరపైకి వచ్చిన ఓప్రా ఇంటర్వ్యూట్రంప్ కొత్తగా టారిఫ్‌లు అమలు చేస్తున్న తరుణంలో ఈ పాత క్లిప్ మళ్లీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన తాజాగా చాలా విధించారు.

# వామనరావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



తెలంగాణలో సంచలనం సృష్టించిన హైకోర్టు న్యాయవాదుల దారుణ హత్య ఘటనపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీబీఐ విచారణ జరపాలన్న పిటిషన్ పై వాదనలు జరిగాయి. ఈ కేసుకు సంబంధించిన వీడియోలు సహా అన్ని పత్రాలు తమ ముందుంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రికార్డులను పరిశీలించి సీబీఐ విచారణపై నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో రికార్డులను అందజేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆ తర్వాత విచారణను సుప్రీంకోర్టు 4 వారాలకు వాయిదా వేసింది. న్యాయవాద దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని మృతుడు వామనరావు తండ్రి ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ కేసును సీబీఐకి అప్పగించాలన్న అంశంపై అభిప్రాయం తెలియజేయాలని తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో గట్టు వామనరావు దంపతుల హత్యకేసు దర్యాప్తును సీబీఐ లేదా సీఐడీకి అప్పగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కొద్దిరోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. దీనిపై న్యాయస్థానమే నిర్ణయం తీసుకోవాలని గతంలో ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ కేసుకు సంబంధించిన వీడియోలు సహా అన్ని వివరాలు తమ ముందుంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2021లో న్యాయవాద దంపతుల హత్యకాగా, 2021 ఫిబ్రవరి 17వ తేదీన కారులో కోర్టుకు వెళుతున్న న్యాయవాద దంపతులు వామనరావు, నాగమణిలను పెద్దపల్లి జిల్లా కల్వచర్ల వద్ద నడిరోడ్డుపై కొంతమంది దుండుగులు కిరాతకంగా మారణాయుధాలతో దాడి చేసి చంపేశారు. ఈ దారుణ ఘటన తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. ఈ హత్య కేసులో పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఉండి కోసం రఘురామ మరో ప్రయత్నంపోలీసులతో చర్చలు



**అమరావతి:**ఏపీలో తొలిసారి ఉండి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కనుమూరు రఘురామకృష్ణంరాజు ఆ తర్వాత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కూడా అయ్యారు. అయితే తొలిసారి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గంపై ఎమ్మెల్యే అయిన తర్వాత నుంచీ ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న రఘురామకృష్ణంరాజు పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇవాళ మరో కార్యక్రమం చేపట్టేందుకు పోలీసులతో చర్చించారు. ఉండిలో ఎమ్మెల్యేగా గెలిచాక రఘురామరాజు స్థానికంగా సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా నిధుల సేకరణను ప్రారంభించారు. దీంతో ఆ వ్యవహారం చర్చనీయాంశమైంది. అప్పట్లో రఘురామకృష్ణరాజుకు పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దలతో ఉన్న సంబంధాలతో వారంతా నిధులు ఇచ్చారు. వాటితో ఉండి నియోజకవర్గం అభివృద్ధి చేపడుతున్నారు. అలాగే తాజాగా ఉండి ప్రజలకు ఓ రిక్వెస్ట్ చేశారు. ఉగాది నుంచి ఉండి నియోజకవర్గంలో ఫోటో కొట్టు, ప్రైజ్ మనీ పట్టు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చిన రఘురామ..ఎవరైనా పంట కాలువలలో ప్లాస్టిక్ , ఏ విధమైన చెత్త గాని వేస్తే రూ.వెయ్యి జరిమానా విధిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.
క్రైమ్ రహిత నియోజకవర్గంగా ఉండి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో, ముఖ్యంగా పాఠశాలలు, ఆలయ ప్రాంగణాలు మరియు కూడళ్లలో సుమారు వెయ్యి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే అంశంపై పోలీసు వారితో కలిసి ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఈ సీసీ కెమెరాలఇదే క్రమంలో ఇప్పుడు క్రైమ్ రహిత నియోజకవర్గంగా ఉండి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో, ముఖ్యంగా పాఠశాలలు, ఆలయ ప్రాంగణాలు, కూడళ్లలో సుమారు వెయ్యి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనిపై ఇవాళ పోలీసు శాఖ అధికారులతో ఆయన చర్చలు జరిపారు. పోలీసు శాఖతో
కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని రఘురామ ట్వీట్ చేశారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటు రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. తనను గెలిపించిన ఉండి ప్రజల భద్రత కోసం రఘురామ చేస్తున్న మరో
ప్రయత్నంపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రఘురామరాజు ఉండిని తన సొంత నియోజకవర్గంగా మార్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా
ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్ గా తన పరపతి ఉపయోగించి నియోజకవర్గం కోసం రఘురామ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ జరుగుతోంది.

# 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్.. ఏపీలో స్లాట్ బుకింగ్స్ చేసుకోండిలా



**అమరావతి:**ఏపీలో ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేసుకునే వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రిజిస్ట్రేషన్ల కోసం ఆఫీసులకు వెళ్లి పడిగాపులు పడాల్సిన అవసరం లేకుండా ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకుని వెళ్లే సదుపాయాన్ని ఇవాళ ప్రారంభించింది. రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇవాళ ఈ సదుపాయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దీంతో రిజిస్ట్రేషన్ దారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ సేవలు ఇవాళ ప్రారంభమ య్యాయి. ఈ మేరకు స్లాట్ బుకింగ్ అవగాహన కరప్రతాన్ని, పోస్టర్ ను మంత్రి అనగాని సత్యప్రసాద్ సచివాలయంలో ఆవిష్కరించారు. ప్రజలకు సులభతరంగా సేవలు అందించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖ అధికారిక వెబ్ సైట్ లో స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏ రోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి కొచ్చిరిజిస్ట్రేషన్ చేయిం చుకునేలా స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. అమ్మకందారులు, కొనుగోలుదారులు, సాక్ష్యులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తమకు కుదిరిన సమయాల్లో వచ్చి పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ ఆధారిత అపాయింట్మెంట్లు మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గిస్తాయన్నారు. ఈ రోజున మొత్తం 26 జిల్లా ప్రధాన కార్యాలయాల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, మొత్తం 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ స్లాట్ బుకింగ్ సిస్టమ్ దశలవారీగా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇప్పటికే గాంధీనగర్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని, ప్రజల నుండి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి డాక్యుమెంట్ ప్రీపేర్ చేసుకొని ఫీజు కూడా కట్టేసి ఆ తర్వాత స్లాట్ బుక్ చేసుకుంటే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చిన 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుందన్నారు. ఒక వేళ స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోయిన వారు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వస్తే సాయంత్రం ఐదు గంటల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా రూ.ఐదు వేల రూపాయల ప్రత్యేక ఫీజు తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా వరుసగా వచ్చిన మూడు రోజుల సెలవుల్లో దాదాపు రూ.74 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఆదాయం లభించిందన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత ఆటోమ్యూటేషన్ను సులభతరం చేయడం కోసం రిజిస్ట్రేషన్ సాఫ్ట్ వేర్ ను రెవెన్యూ డేటాబేస్ తో అనుసంధానం చేశామన్నారు. మున్సిపల్ శాఖ, డీటీసీపీతోనూ అనుసంధానం అనుసంధానం ప్రారంభించామని, ఈ ప్రక్రియ 2025 ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలిపారు. ఈ అనుసంధానంతో ఆస్తిపై యాజమాన్యం ఉన్న వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ చేయగలుగుతారని చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్, నకిలీ డాక్యుమెంట్ల సృష్టి లాంటి రియల్ ఎస్టేట్ మోసాలను నివారించేందుకు శాఖ అనేక చర్యలు తీసుకుందన్నారు. ఆధార్ సేవల్ని రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. డాక్యుమెంట్లను సమర్పించినప్పుడు పార్టీల డిజిటల్ సంతకాలు కూడా తీసుకుంటామని,ఇలా ఆధార్ తో గుర్తింపు ప్రారంభించిన తొలి రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ నుండి ప్రశంసలు అందుకున్నామని చెప్పారు. రెవెన్యూ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల శాఖలో వరుసగా తీసుకొస్తున్న సంస్కరణల కారణంగా అవినీతి తగ్గిపోయి పారదర్శకత పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఫేస్ లెస్, పేపర్ లెస్, క్యాష్ లెస్ గా రిజిస్ట్రేషన్లు జరపాలనేది తమ లక్ష్యమని చెప్పారు. స్లాట్ బుకింగ్ విధానం ఇలా:రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ లోని పబ్లిక్ డేటా ఎంట్రీ సిస్టమ్ ద్వారా డేటా అంతా ఎంట్రీ చేసి అప్లికేషన్ నెంబర్ ను పొందాలి. ఆ తర్వాత స్లాట్ బుకింగ్ మాడ్యూల్ లో అప్లికేషన్ నెంబర్ ను ఎంటర్ చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆరోజు నుండి 15 రోజుల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు.

# కుక్కల దాడిలో జింక మృతి ఆ రక్తపు మరకలు



**హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్ చేశారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్సీయూ విద్యార్థులు, ఆస్పత్రికి తరలించారు.

# తాత అస్థికలు తిన్న ఏడాదిన్నర పిల్లాడు..తల్లి షాక్



**యూకే :**పిల్లల విషయంలో తల్లిదండ్రులు ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలియజేసే ఈ సంఘటన యూకేలో జరిగింది. నటాషా ఎమినీ అనే మహిళ తన ఏడాదిన్నర కుమారుడు కోహ్ ను ఒంటరిగా ఇంట్లో వదిలి బట్టలు ఆరేయడానికి మేడపైకి వెళ్లింది. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూసేసరికి కోహ్ తన తాత అస్తికలు భద్రపరిచిన పెట్టె తెరిచి వాటిని తింటూ కనిపించాడు. ఇది చూసి షాక్ అయిన నటాషా "మా నాన్నను నువ్వు తినేశావా?" అని గట్టిగా అరిచింది. భయపడిన కోహ్ అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను నటాషా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. కొందరు ఇది ఏప్రిల్ ఫూల్ ప్రాంక్ అని కామెంట్ చేయగా, మరికొందరు ఇది నిజంగా జరిగిందని నమ్మలేకపోయారు. నటాషా మాత్రం ఇది నిజమేనని, కోహ్ ఆరోగ్యంగానే ఉన్నాడని, అతను ఎక్కువ అస్తికలు తినలేదని తెలిపింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఇప్పటికే ఈ వీడియోను లక్షలాది మంది వీక్షించారు. ఈ కథనం లండన్ కు చెందిన ప్రముఖ దిన పత్రిక డెయిలీ మెయిల్ లో ప్రచురితం అయింది."నేను బట్టలు ఆరేయడానికి మేడపైకి వెళ్లాను. కాసేపటి తర్వాత వచ్చి చూసేసరికి కోహ్ బట్టలపై అస్తికల పొడి కనిపించింది. చూసి షాక్ అయ్యాను. కోహ్ ఆ అస్తికలు తిన్నట్లు గుర్తించాను. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో తెలుసుకుంటున్నాను" అని నటాషా తెలిపింది. ఈ ఘటన పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలియజేస్తోంది. చిన్నపిల్లలు ఏది పడితే అది నోట్లో పెట్టుకునే ప్రమాదం ఉంది. కాబట్టి వారిని ఎప్పుడూ ఒంటరిగా వదలకూడదు.

# బీజేపీ తరపున నామినేషన్.. ఎమ్మెల్సీ టికెట్ ఆయనకే



**హైదరాబాద్ :**హైదరాబాద్ పరిధిలోని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఎన్నికలకు నామినేషన్ల గడువు శుక్రవారం(ఏప్రిల్ 4)తో ముగియ నుంది. దీంతో బీజేపీ తరఫున కీలక నాయకుడికి టికెట్ను ఖరారు చేశారు. ఇతర పార్టీల సంగతి ఎలా ఉన్నప్పటికీ.. బీజేపీ మాత్రం ఈవిషయంలో దూకుడుగా ఉంది. హైదరాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీకి 44 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అయితే.. బీఆర్ ఎస్,ం ఎంఐఎం కలిసి ప్రస్తుతం పాలన సాగిస్తున్నాయి. కార్పొరేటర్గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి మాత్రం బీఆర్ ఎస్ తరఫున గతంలో ఎన్నికైనా..కొన్నాళ్ల కిందట ఆమె తన తండ్రితో కలిసి కాంగ్రెస్ గూటికి చేరింది. ఇదిలావుంటే.. ప్రస్తుతం హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా కింద ప్రభాకర్ ఎమ్మెల్సీగా ఉన్నారు. ఈయన పదవి కాలం మే 1తో ముగియనుంది. దీంతో కొన్నాళ్ల కిందట కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికకు షెడ్యూల్ జారీ చేసింది. దీని ప్రకారం శుక్రవారంతో నామినేషన్లకు గడువు ముగియనుంది. ఈ క్రమంలో బీజేపీ తరఫున ఎస్. గౌతమ్రావును కేంద్రంలో పెద్దలు ప్రకటించారు. ప్రస్తుతం క్రియాశీ లకంగా వ్యవహరిస్తున్న గౌతమ్ రావు.. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా గతంలో పనిచేశారు. ఈయనకు తాజాగా టికెట్ దక్కడం గమనార్హం. గౌతమ్ రావు కూడా.. గతంలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తగా హైదరాబాద్లో పనిచేశారు. ఈయనకు కిషన్రెడ్డి సహా పలువురు కీలక నాయకుల ఆశీస్సులు ఉండడం గమనార్హం. ఇదిలావుంటే.. ఏప్రిల్ 23న పోలింగ్ జరగనున్న ఎమ్మెల్సీ స్థానానికి ఇదే నెల 25న రిజల్ట్ కూడా రానుంది.

# నన్నేం చేస్తారు వంగవీటి అల్టిమేటం



**అమరావతి:**వంగవీటి రంగా వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన రాధా.. పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఒక ప్పుడు డిమాండ్ చేసి టికెట్లు దక్కించుకున్న ఈ కుటుంబం.. ఇప్పుడు చిన్నపాటి పద వుల కోసం వెంపర్లాడే పరిస్థితి వచ్చిందని.. రాజకీయ వర్గాలు చెబుత ున్నాయి. తాజాగా రాధా సీఎం చంద్రబాబును రెండు సార్లు కలుసుకున్నారు. గురువారం, బుధవారం రెండు రోజులు క ూడా.. ఆయన అత్యంత రహస్యంగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. గత ఎన్నికల్లోనే టికెట్ ఆశించినప్పటికీ.. ఆయన విజయం దక్కించుకునే అవకాశం లేదన్న సర్వే రిపోర్టుల ఆధారంగా.. చంద్రబాబు వంగవీటి వారసుడిని పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో కేవలం ప్రచారాని కి మాత్రమే పరిమితమయ్యారు. అయితే.. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు మాత్రం యాక్టివ్గానే పనిచేశారన్నది వాస్తవం. ఆ తర్వాత.. కూటమి ప్రభుత్వం ఏర్పడినా.. రాధాకు ఆశించిన మేరకు గుర్తింపు అయితే రాలేదు. ఇక, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. తనకు నామినేటెడ్ పదవి అయినా.. దక్కుతుందని ఆయన ఆశించా రు. కానీ.. ఇప్పటి వరకు అది కూడా ఇవ్వలేదు. ఇదిలావుంటే.. రంగా-రాదా మిత్ర మండలి సహా.. కాపు సామాజిక వర్గం నుంచి రాధా విషయంలో వ్యక్తిగత సెగ పెరుగుతోంది. ఇన్నిపదవులు ఇచ్చినా.. ఒక్కటి కూడా దక్కించుకోలేక పోతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఆదిలో రాజ్యసభ అంటూ.. కొంత ప్రచారం జరిగింది. తర్వాత.. మండలికి పంపిస్తున్నారని ప్రచారం తెరమీదకి వచ్చింది. ఇదే జరిగి ఉంటే.. రాధా కొంత మేరకు పుంజుకునేవారు. కానీ, ఆయనకు ఆ అవకాశం కూడా దక్కలేదు. ఈ పరిణామాల క్రమంలోనే రాధా.. తాజాగా చంద్రబాబుతో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరో 50 వరకు మార్కెట్ కమిటీలకు చైర్మన్లను నియమించేందుకు కసరత్తు సాగుతున్న సమయంలో రాధా వెళ్లి చంద్రబాబును కలుసుకోవడం ద్వారా ఈ పదవులను ఆయన కోరుతున్నట్టు ప్రచారం ఉంది. అయితే.. వీటికి ప్రాధాన్యం లేదని.. కాబట్టి.. అంటున్నారు. మరి ఏం చేస్తారోచూడాలి.

# బీజేపీలో 'ఎమ్మెల్సీ' టికెట్ చిచ్చు.. రాజా వారి ఆగ్రహం



**హైదరాబాద్ :**ఇటీవల కాలంలో బీజేపీపై నిప్పులు చెరుగుతున్న తెలంగాణ నాయకుడు, ఘోషా మహల్ వివాదాస్పద ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు.. ఆయన పలువురు నేతలను టార్గెట్ చేసుకుని కామెంట్లు చేసినా.. ఎప్పుడూ బయట పడలేదు. కానీ, తాజాగా మాత్రం తెలంగాణ బీజేపీ సారథి, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిపై నేరుగా విమర్శలు గుప్పించారు. మీకు గులాం గిరీ చేసేవారికే టికెట్లు.. పదవులు ఇస్తారా? అంటూ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ పరిధిలోని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఎన్నికల బీజేపీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, ఆర్ ఎస్ ఎస్కు విధేయుడిగా పేరు తెచ్చుకున్న ఎస్. గౌతమ్రావును కేంద్రంలో పెద్దలు ప్రకటించారు. నామినేషన్ల గడువు శుక్రవారం(ఏప్రిల్ 4)తో ముగియనున్న నేపథ్యంలో చివరి నిముషంలో ఆయన పేరును ప్రస్తావించారు. అయితే.. అనేక మంది నాయకుల పేర్లు కూడా పరిశీలనకు వెళ్లినట్టు తెలిసింది. వీరిలో ఎస్సీ... బీసీలకు చెందిన నాయకులు కూడా ఉన్నారు. ఇప్పుడు ఇదే విషయాన్ని కార్నర్ చేసుకుని రాజా సింగ్ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా ప్రస్తుతం టికెట్ దక్కించుకున్న గౌతమ్రావు కిషన్ రెడ్డి సొంత నియోజకవర్గానికి చెందిన అభ్యర్థి కావడంతో రాజా సింగ్ నోటికి పనిచెప్పారు. మీ నియోజకవర్గానికి పోలీసులతో దెబ్బలు తిన్నవారు.

# ఆ రైళ్లు ఇకపై సికింద్రాబాద్ రావు.. ఇతర స్టేషన్లకు మళ్లింపు

**సికింద్రాబాద్ :**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన స్టేషన్ అయిన సికింద్రా బాద్ స్టేషన్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్య ంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు కీలక ప్రకటన చేసింది. నిత్యం సికింద్రాబాద్ స్టేషన్ కు వచ్చే దాదాపు 10 రైళ్ల గమ్యస్థానాలను తాత్కాలికంగా మార్చుతున్నట్లు పేర్కొంది.కాచిగూడ, ఉమ్దానగర్, మల్కాజ్ గిరి, హైదరాబాద్ (నాంపల్లి) స్టేషన్లకు రైళ్లు మళ్లించినట్లు తెలిపింది. ఈ మేరకు ప్రయాణికులు తమ రైలు సమయాన్ని ధృవీకరించుకోవాలని ఓ ప్రకటనలో పేర్కొంది. అభివృద్ధి పనుల కారణంగా ఈ మార్పులు చేసినట్లు తెలిపింది.విజయవాడ–సికింద్రాబాద్ (12713/12714) – శాతవా హన ఎక్స్ ప్రెస్ విజయవాడలో బయల్దేరి కాచిగూడ స్టేషన్‌కు చేరుతుంది. అక్కడి నుంచి తిరిగి విజయవాడ బయల్దేరుతుంది. ఉదయం 6.25కు విజయవాడలో బయల్దేరి 12.55కు కాచిగూడ చేరుతుంది. కాచిగూడలో సాయంత్రం 4 గంటలకు బయల్దేరి రాత్రి 10.15కు విజయవాడ



చేరు తుంది.సికింద్రాబాద్– రేపల్లె (17645/17646) సికింద్రా బాద్ ఎక్స్‌ప్రెస్, సిల్చార్–సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12514/12513), సికింద్రాబాద్– దర్భంగా (17007/17008) సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ చర్లపల్లి నుంచి బయల్దేరు తాయి.సిద్దిపేట– సికిం( దాబాద్ – (77656/77653), (77654/ 77655) డెమూ రైళ్లు మల్కాజిగిరి వరకు వెళ్తాయి.సికింద్రాబాద్– మణుగూరు (12745/12746) సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ చర్లపల్లి నుంచి బయల్దేరుతుంది. తిరిగి చర్లపల్లి చేరుతుంది.పుణే–సికింద్రాబాద్ (12025/12026) పుణే ఎక్స్ ప్రెస్ బోర్డింగ్ , తిరుగు ప్రయాణం గమ్యస్థానం హైదరాబాద్ స్టేషన్‌కు మార్చారు. తిరుగు ప్రయాణంలో గమ్యస్థానం హైదరాబాద్ వరకు ఉంటుంది.పోరుబందర్–సికింద్రాబాద్ (20968/20967) పోరు బందర్ ఎక్స్‌ప్రెస్ పోరుబందర్ నుంచి కాచిగూడ మీదుగా ఉమ్దానగర్ వరకు వెళు తుంది.సికింద్రాబాద్– యశ్వంత్‌పుర (12735/12736) సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ చర్లపల్లి టెర్మినల్ నుంచి బయల్దేరుతుంది. సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా యశ్వంత్‌పుర వెళుతుంది.ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు కీలక ప్రకటన చేశారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో పనులు పూర్తయిన వెంటనే రైళ్ల రాకపోకల్ని పునరిద్ధరిస్తామని తెలిపారు.

## గుండెపోటుతో పడిపోయిన కార్యకర్తను సీపీఆర్ చేసి బ్రతికించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే



**దుమ్ముగూడెం :**తెలంగాణలోని భద్రాచలంలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలోనే ఓ కాంగ్రెస్ నేత ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సరైన సమయానికి స్పందించి కార్యకర్త ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును అందరూ అభినందిస్తున్నారు. గుండెపోటుతో పడిపోయిన కార్యకర్తను దుమ్ముగూడెం మండల కేంద్రానికి చెందిన మోత్కూరు సుధాకార్ గా గుర్తించారు. డాక్టర్ వృత్తిలో నుంచి రాజకీయాల్లోకి వచ్చి.. ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న వారిలో తెల్లం వెంకట్రావు కూడా ఒకరు. అలానే మంత్రి తుమ్మల సైతం కార్యకర్తకు పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఆయన ఆరోగ్యం గురించి అప్డేట్స్ ఇస్తూ తెలిపారు.

## రాష్ట్రంలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం.. హైదరాబాద్ లో 17 వేల కోళ్లు పూడ్చివేత



**రంగారెడ్డి జిల్లా :**తెలంగాణలో మరోసారి బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలోని బాటసింగా రంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకినట్లుగా అధికారులు నిర్ధారించారు. ఆ పౌల్ట్రీ సామర్థ్యం 36 వేల కోళ్లు కాగా, ఇప్పటికే వేలాది కోళ్లు మృతి చెందాయి. తాజాగా మరో 17 వేల కోళ్లను పూడ్చేసినట్లు రంగారెడ్డి జిల్లా పశువైద్య, పశు సంవర్థక శాఖ అధికారి డా.బాబు బేరి తెలిపారు. కోళ్ల ఫామ్ వద్ద సిబ్బందితో కలిసి మరికొన్ని కోళ్లను చంపి మట్టిలో పూడ్చేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.మరోవైపు అబ్దుల్లాపూర్ మెట్ లో బర్డ్ ఫ్లూ నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి, ఎవరైనా బర్డ్‌ఫ్లూ లక్షణాలతో ఉంటే వారి వివరాలను సేకరిస్తున్నారు. జిల్లా వైద్యశాఖ సర్వేలెన్స్ అధికారి
డా.అంబిక, అబ్దుల్లాపూర్‌మెట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసన్న లక్ష్మి వైద్య బృందంతో గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నారు.ఇక అబ్దుల్లాపూర్ మెట్ తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం,చిట్యాల మండల పరిధిలోని కోళ్ల షెడ్లలోని కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులకు సమాచారం అందుతోంది. దీంతో అధికారులు పూర్తి స్థాయిలో కోళ్లకు పరీక్షలు జరిపి వైరస్ సోకిన కోళ్లను పూడ్చివేసే పని లో ఉన్నారు.బర్డ్ ఫ్లూ వైరస్‌తో ఏపీలోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఇటీవల రెండేళ్ల చి న్నారి మరణించిన విషయం తెలిసిందే. బర్డ్ ఫ్లూ కారణంగానే చిన్నారి మరణించినట్లు భారత వైద్య పరిశోధన మండలి కూడా నిర్ధారించింది. దీంతో బర్డ్ ఫ్లూపై తెలుగు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి.

## కడప జిల్లాలో దారుణం.. 6వ తరగతి విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన కీచక టీచర్



**కడప :**మాత, పిత, గురు, దైవం అంటూ ఉంటారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి గొప్ప స్థానాన్ని గురువులకు మాత్రమే ఇస్తూ ఉంటాం. అలాంటిది చదువులు చెప్పే టీచర్లే కామకోరికలతో నీతిమానుల పనులు చేస్తే ఇంక ఆ బాధ వర్ణనాతీతం. టీచర్లు విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్న ఘటనలను ఇటీవలే చూస్తూనే ఉంటున్నాం. ఇప్పుడు ఈ తరహా ఘటనే మరొకటి చోటు చేసుకుంది.కడప జిల్లా బద్వేల్ లో దారుణ ఘటన చోటు చేసుకుంది. స్థానిక ఏవీఆర్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల కంప్యూటర్ టీచర్ పెంచలయ్య అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపనలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే సదరు విద్యార్థిని తల్లిదండ్రులతో తన బాధను వ్యక్తం చేసింది.దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు,
బంధువులు స్కూల్ వద్దకు చేరుకొని కీచక టీచర్ కు దేహశుద్ధి చేశారు. స్కూల్ ఆవరణ లోనే కంప్యూటర్ టీచర్ ను చితకబాదారు. సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడుని స్టేషన్‌కు తరలించి, విచారణ చేపడుతున్నారు.మరోవైపు ఇటీవలే లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉపాధ్యా యుడు అన్వర్‌బాషా కొంత కాలంగా నాల్గవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినితో అసభ్య కరంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో ఆమె కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసింది. తనను తరగతి గదిలోకి తీసుకెళ్లి ప్రయివేట్ పార్ట్స్‌పై చేతులు వేస్తూ అసభ్యంగా ప్రవర్తించాడని విద్యా ర్థిని వాపోయింది. ఈ మేరకు విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని చితక బాదారు. దీంతో పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**నిజామాబాద్ :** నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర గృహ నిర్మాణ పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనా రాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్ లు కోరారు. శు



క్రవారం ఢిల్లీ నిర్మాణ్ భవన్ లోని కేంద్ర గృహని ర్మాణ, పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి కటికి తల శ్రీనివాస్ ఐఏఎస్ ని ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జగిత్యాల నిజామాబాద్ పట్టణాల పురోగతిపై కార్యదర్శితో చర్చించారు.ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నగర సుందరీకరణ, రోడ్స్, పార్క్స్ వంటి నిర్మాణాల అంశాలపై కూడా చర్చించారు. ఇందుకు ప్రధాన కార్యదర్శి సానుకూలంగా స్పందించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పట్టణాల అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రధాన కార్యదర్శి తెలిపినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ%ౌ% నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని పట్టణాల అభివృద్ధి ధ్యేయంగా మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కలిసినట్లు తెలిపారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ%ౌ% ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో ఇందూర్ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జ్యోతి లక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకులు మొరెపల్లి సత్యనారాయణ, జ్యోతి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాసేపట్లో మళ్ళీ భారీ వర్షాలు..

## ఆ ప్రాంతాల వారికి బిగ్ అల్టర్



**హైదరాబాద్, ఏప్రిల్ 04:** తెలంగాణలో అకాల వర్షంతో పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. శుక్రవారం.. అంటే ఈ రోజు ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. రానున్న 2 గంటల్లో తూర్పు, దక్షిణ తెలంగాణల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక హైదరాబాద్ మహా నగరంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఏప్రిల్ 03వ తేదీన తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షంతో మహానగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. నగరంలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. దీంతో నగర జీవులు ఆఫీస్ ముగించికొని ఇంటికి వెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మరోవైపు నగరంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మరోవైపు వేసవి కాలం రావడంతో.. ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోయాయి. వాతావరణంలో తేమ శాతం కనిష్టానికి తగ్గిపోయిందని వాతావరణ శాఖ వారు వివరించారు. దీంతో ఓ వైపు ఎండలు, మరోవైపు ఉక్క పోతతో నగర జీవి ఓ విధమైన అసౌకర్యానికి గురయ్యాడు.అలాంటి వేళ.. ఒక్క సారిగా వాతావరణం మారడం.. దీనికి తోడు భారీగా వర్షం పడడంతో నగర ప్రజలు ఒకింత సాంత్వన చేకూరింది. అయితే ఈ వర్షాలు కురవడం..ఆగిన అనంతరం మళ్లీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడనే ఓ విధమైన ఆందోళన నగర జీవుల మదిలో మెదులుతోంది. ఇక వర్షాలు కురిస్తే.. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సీఎం సూచించారు. ఆ క్రమంలో ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని వారిని ఆదేశించారు.

# బంపర్ ఆఫర్.. రూ.9కే చీర..

## షాపు వాళ్ల దిమ్మతిరిగిపోయింది

**వికారాబాద్:** మహిళలు ఇచ్చిన షాక్‌కు ఆ బట్టల షాపు యజమాన్యానికి దిమ్మతిరిగిపోయింది. 9 రూపాయలకే చీర అని తెలియగానే వందల మంది ఆడవాళ్లు షాపు ముందు బారులు తీరారు. చీరల కోసం గొడవ పెట్టుకున్నారు. వాళ్లకు చీరలు అందించలేక.. షాపు వాళ్లు చేతులు ఎత్తేశారు. ఓ బట్టల షాపు యజమాన్యం చేసిన ఓ మార్కెటింగ్ స్టంట్ బాంబులా బెడిసికొట్టింది. మహిళల దెబ్బకు వారికి దేవుడు కనిపించాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. వికారాబాద్‌లో కొత్తగా ఓ బట్టల షాపు ప్రారంభమైంది. షాపును ప్రమోట్ చేసుకోవటానికి.. మార్కెటింగ్ స్టంట్‌లో భాగంగా ఓ పెద్ద ఆఫర్ పెట్టారు. కేవలం 9 రూపాయలకే చీర అని ప్రకటించారు. 9 రూపాయలకే చీర అని తెలియగానే మహిళలు పెద్ద సంఖ్యలో ఆ షాపు దగ్గరకు వచ్చారు. కొన్ని వందల మంది చీరల కోసం ఎగబడ్డారు. బ్యారికేడ్లు తోసుకుని మరి షాపులోకి వెళ్లడానికి ప్రయత్నించారు. అక్కడికి వచ్చిన వందల మంది మహిళల్ని అదుపు చేయటం షాపు వాళ్లకు సాధ్యం కాలేదు. దీంతో పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు.పోలీసులు వచ్చినా వారిని అదుపు చేయలేకపోయారు. బ్యారికేడ్ల అవతల ఉన్న మహిళలు ఒకర్ని ఒకరు తోసుకుంటూ..కొట్టుకుంటూ నానా గలబ చేశారు. వచ్చిన వందలాది మందికి చీరలు అందజేయటం బట్టల షాపు వాళ్లకు వీలు కాలేదు. దీంతో మహిళలు వారిపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు.
ఆ కోపంలో షాపు వాళ్లతో పాటు పోలీసులతో కూడా వాగ్వివాదానికి దిగారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీడియోపై మిశ్రమ స్పందన



వస్తోంది. కొంతమంది మహిళల్ని తిడుతుంటే.. మరికొంతమంది ఆఫర్ పెట్టి మహిళల్ని ఇబ్బంది పెట్టిన షాపు యజమాన్యంపై ఫైర అవుతున్నారు.

# దేశం విడిచి వెళ్లొద్దు.. హెచ్1బీ వీసాదారులకు టెక్ దిగ్గజాల హెచ్చరిక

**అమెరికా :**అమెరికా అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్ కఠినమైన వలస విధానాల నేపథ్యంలో హెచ్1బీ వీసాదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి టెక్ దిగ్గజ సంస్థలు తమ హెచ్1బీ వీసా కలిగిన ఉద్యోగులను అప్రమత్తం చేశాయి. దేశం విడిచి వెళ్లవద్దని, ఒకవేళ వెళితే తిరిగి రావడానికి అనుమతి లభిస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిం చాయి.ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా అమెరికాలో నివసిస్తున్న వలసదారుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ముఖ్యంగా హెచ్1బీ వీసాపై ఆధారపడి పనిచేస్తున్న వేలాది మంది నిపుణులు తమ భవిష్యత్తు గురించి తీవ్రంగా కలత చెందుతున్నారు. తిరిగి అమెరికాలోకి ప్రవేశించడానికి నిరాకరిస్తారేమోననే భయంతో చాలామంది తమ భారత్ పర్యటనలను కూడా వాయిదా వేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈ విషయంపై ఇద్దరు వీసాదారులు మాట్లాడుతూ "ప్రస్తున్న పరిస్థితుల్లో భారత్‌కు వెళ్లాలనే ఆలోచనను వాయిదా



వేసుకున్నాం. ఒకవేళ వెళితే తిరిగి అమెరికాలోకి అనుమతిస్తారో లేదో అనే భయం వెంటాడుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేయాలనే ట్రంప్ యంత్రాంగం యొక్క నిర్ణయంపై ఓ భారతీయ ఉద్యోగి ఆందోళన వ్యక్తం చేస్తూ, "ఒకవేళ చట్టం మారితే, భవిష్యత్తులో ఇక్కడ జన్మించే మా పిల్లలకు ఏ దేశం ఉండదు" అని వాపోయారు. మరొక ఉద్యోగి మాట్లాడుతూ "అమెరికా పౌరులు కానివారు ఎవరైనా ఇక్కడ చట్టవిరుద్ధంగా ఉంటున్నారనే భావన ఉంది. ఈ కారణంగానే ఎక్కడికి వెళ్లినా అవసరమైన అన్ని పత్రాలను వెంట ఉంచుకుంటున్నాం" అని తెలిపారు.

– హెచ్1బీ వీసా ప్రాముఖ్యత:హెచ్1బీ వీసా అనేది అమెరికాలో పనిచేయడానికి విదేశీ నిపుణులకు జారీ చేసే ఒక తాత్కాలిక వీసా. ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను అమెరికాలోని కంపెనీలు స్పాన్సర్ చేస్తాయి. ప్రతి సంవత్సరం లాటరీ పద్ధతి ద్వారా 65 వేల హెచ్1బీ వీసాలను జారీ చేస్తారు.

# ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !




జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్నాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది.చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పొగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని



మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వటంల్గ÷జ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది.ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరను బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాధలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రలు బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు తోణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు- కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జిఎస్టీ వస్తుందంటే..అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి. యువత పెడదారి పడుతున్న వేళ కఠిన నిర్ణయాలకు పూనుకోవాలి.

# అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

- ఇప్పటికే వేయి కార్డులు జారీ అయినట్లు సమాచారం
- ట్రంప్ విధానాలతో హెచ్-1 వీసాదారుల్లో భయం
- దేశం విడిచి వచ్చేందుకు వెనుకంజ




**వాషింగ్టన్,ఏప్రిల్4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడ యిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు- తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్టు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం

# దిగ్గజ నటదర్శకుడు మనోజు కుమార్ కన్నుమూత





- ధేశభక్తిని పెంపొందించే చిత్రాలతో పేరు ప్రఖ్యాతులు
- నివాళి అర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు
- సంతాపం తెలిపిన ప్రధాని మోడీ

**ముంబై,ఏప్రిల్4:** మరోతరం అంతరించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో దేశభక్తిని చాటిన దిగ్గజ బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ మనోజ్‌కుమార్(87) కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు, వయోభారంతో ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉపకార్, రోటీ కపడా ఔర్ మకాన్, జై హింద్ సినిమాలకు మనోజ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఆయన ఎక్కువగా దేశభక్తి చిత్రాలను రూపొందించారు. మనోజ్ కుమార్‌కు భరత్ కుమార్‌గాను చిత్ర పరిశ్రమలో పేరుంది. తన విలక్షణ నటన, దర్శకత్వంతో బాలీవుడ్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. మనోజ్‌కుమార్ మృతితో భారతీయ సినిమా ఒక యుగాన్ని కోల్పోయిందని పలువురు సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. మనోజ్ కుమార్ పూర్తి పేరు హరికృష్ణ గిరి గోస్వామి. 1937 జులై 24వ తేదీన బ్రిటిష్ ఇండియాలోని ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న అబాటాబాద్‌లో జన్మించారు. 1947లో దేశ విభజన సమయంలో ఆయన కుటుంబం భారతదేశానికి వలస వచ్చింది. 1992లో భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 2016లో ఆయనకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది, ఇది భారతీయ సినిమాకు అత్యున్నత పురస్కారం. మనోజ్ కుమార్ దేశభక్తి చిత్రాల ద్వారా యువతలో జాతీయ భావాన్ని పెంపొందించారు. మనోజ్ కుమార్‌ది చిరస్థాయిగా గుర్తుండిపోయే వ్యక్తిత్వం. 1999లో నటనకు ఆయన వీడ్కోలు పలికారు. మనోజ్ కుమార్ చిత్రాలు ఈనాటి యువతలోనూ ప్రభావాన్ని చూపిస్తున్నాయి . మనోజ్ కుమార్ సినిమాలు సందేశాలు, దేశ ప్రేమ, స్ఫూర్తితో వచ్చాయి. ఈ చిత్రాలు ఎన్నో తరాలను ఆకట్టుకున్నాయి. ఆయన అభిమానులు, సినీ ప్రియులు ముంబైలోని ఆయన నివాసం వద్దకు చేరుకుని చివరి వీడ్కోలు పలుకుతున్నారు. మనోజ్ కుమార్ మృతి చెందారనే వార్త తెలిసిన వెంటనే బాలీవుడ్‌తో పాటు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో స్పందించారు. మనోజ్ కుమార్ మృతి దేశానికి చాలా నష్టమని అన్నారు. ఆయన చిత్రాలు భారతీయ విలువలను, సంస్కృతిని ప్రపంచానికి చాటాయని కొనియాడారు. మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థి స్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. నటుడు అక్షయ్ కుమార్ మనోజ్ కుమార్ తనకు దేశభక్తి చిత్రాల్లో స్ఫూర్తి అని.. ఆయన వారసత్వం ఎప్పటికీ

# తిరుమలలో పెరిగిన రద్దీ

## - వైభవంగా గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి,ఏప్రిల్4:** తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం తరలివచ్చారు. దీంతో వైకుంఠ కాంప్లెక్స్ లోని 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. ఈ క్రమంలో టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం 12 గంటల సమయం పడుతుంది. ఇక, గురువారం శ్రీవారిని 58,864 మంది భక్తులు దర్శించుకున్నారు. 25,784 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.4.51 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.ఇదిలావుంటే తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం రాత్రి స్వామివారు అశ్వ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వస్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హెచ్ సీ యూ భూముల వేలం ఉపసంహరించుకోవాలి



**తొర్రూరు** :హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని సెంట్రల్ యూని వర్సిటీ పూర్వ విద్యార్థి, సామాజికవేత్త ఆ ర్నావ్ అంజారియా తెలిపారు. హెచ్ సీ యూ భూములను పరిరక్షించాలని కోరుతూ గుజరాత్ రాష్ట్రంలోని కచ్ జిల్లా కలెక్టర్ ఆనంద్ పటేల్ కు సామాజికవేత్త ఆర్నావ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ తొలి దశ ఉద్యమ సమయంలో పెద్ద మనుషుల ఒప్పందం హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేశారని, భూమిని సైతం అప్పటి ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. యూనివర్సిటీ భూమిని అన్యాక్రాంతం చేయొద్దని అభ్యర్థించారు. పర్యావరణం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని కోరారు. యూనివర్సిటీకి కేటాయించిన భూమిని బదిలీ చేయాలి అంటే విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగుతుందని స్పష్టం చేశారు.విశ్వవిద్యాలయం సామాజిక, వైజ్ఞానిక శాస్త్రవేత్తలను దేశానికి అందిస్తుందని, ప్రభు త్వం హెచ్‌సీయూ భూముల దురాక్రమణకు సిద్ధపడి అక్కడి పర్యావరణ, జీవా వరణ వ్యవ స్థను బుల్‌డోజర్లతో ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విద్వంసాన్ని, భూ దురాక్రమణను మానుకుని హెచ్‌సీయూ భూములను వదిలేయాలని డిమాండ్ చేశారు.కలెక్టర్ ను కలిసిన వారిలో డాక్టర్ ఆమీన్ సామ, నందులాల్ చాంగా, కపిల్ దోషి, శైలేంద్ర ప్రతాప్ యాదవ్ లు ఉన్నారు.

## జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**మరిపెడ** :జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని పురస్కరి ంచుకుని ఉమ్మడి తాళ్ళఉక్కల్ గ్రామంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది అం దులో భాగంలో మరిపెడ ఎస్సీ కాలనీలో సన్న బియ్యం రేషన్ షాపును ఓపెన్,సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వంను బిఆర్ఎస్ బీజేపీ హరిస్తుందని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.అదేవిధంగా మన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు పోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి , కాంగ్రెస్ యువ నాయకుడు నూకల అభినవరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె తాజుద్దీన్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి చైర్మన్ చాపల యా ద గిరి రెడ్డి, కొండం దశరథ్ గౌడ్, మాజీ సర్పంచ్ రామ్లాల్ నాయక్, శ్రీపాల్ రెడ్డి,గుగులోత్ రవి నాయ క్,అ ఫ్జల్,సోమన్న గౌడ్, యూత్ ప్రెసిడెంట్ నరేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయ ఎక్, గౌత మ్,గంధసిరి బిక్షపతి, అల్వాల ఉపేందర్, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బలగం సినిమా దర్శకుడు వేణు ఎల్దండి సందడి



**పాలకుర్తి** :తెలుగు చిత్రపరిశ్రమను ఉర్రూతలూగించిన బలగం సినిమా దర్శకుడు జబర్దస్త్ ఫేం వేణు ఎల్దండి ప్రస్తుతం నిర్మించబోయే నితిన్ హీరోగా, సాయిపల్లవి హీరోయిన్ గా నిర్మించబోయే ఎల్లమ్మ సినిమా లొకేషన్స్ కోసం పాలకుర్తి పరిసర గ్రామాలను పరిశీలించారు. పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను ఆయన నివాసంలో సన్మానించి, ఆయనతో పాటు సింధు యక్షగాన కళాకారులతో నాటకాలు వేయించి, సెలక్షన్స్ నిర్వహించారు. సినిమాల పట్ల ఆకర్షణ ఉన్న,అనుభవం ఉన్న యువతి, యువకులకు అవకాశం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కాసేపు పాలకుర్తి చౌరస్తాలో ప్రజలతో ముచ్చటించారు. ఆయనతో పాటు రచయిత తిరుపతి (వకీల్ సాబ్) సినిమా బృందం, ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్ లు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రేతలకు జరిమానా బైండోవర్ ఉల్లంఘించిన నిందితులకు రూ.1.35 లక్షల జరిమానా



**తొర్రూరు** :గుడుంబా తయారీ కేసులో పట్టుబడి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నిందితులకు జైలు శిక్ష తోపాటు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ ఏఈఎస్, తొర్రూరు ఇన్చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు.ఏఈఎస్ తెలిపిన వివరాల మేరకు. తొర్రూరు డివిజన్ పరిధిలోని నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి కి చెందిన పెరుమాండ్ల సత్తమ్మ, తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన గుంటుక యాకయ్య, పెద్ద వంగర మండలం ఎల్బి తండా కు చెందిన జాటోతు రాజులు సారా తయారీ విక్రయాలు జరుపుతూ గతంలో పట్టుబడ్డారు. వారిని ఆయా మండలాల తహసిల్దార్ ల ఎదుట బైండోవర్ చేశారు. కాగా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి తిరిగి అదే తరహాలో సారా తయారీ, విక్రయాలు చేపట్టారు. నిందితులపై ఎక్సైజ్ పోలీసులు బీచ్ కేసు నమోదు చేసి ఖమ్మం జైలుకు తరలించారు.కాగా వారి నుంచి రూ. 1.35 లక్షల జరిమానా వసూలు చేశారు. ఎక్సైజ్ ఎస్ఐలు రవళి రెడ్డి, శంకర్ ల ఆధ్వర్యంలో ఇటీవల పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు.నాటు సారా తయారీ, రవాణా చేయడం నేరమని, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష, జరిమానా విధిస్తామని ఇంచార్జ్ ప్రవీణ్ తెలిపారు. తొర్రూరులో గుడుంబా రహితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన, డిప్యూటీ ఏం ఆర్ ఓ,కాంగ్రెస్ నా యకులు.



కాంగ్రెస్ పార్టీ బెజ్జూర్ మండలం అధ్యక్షులు భూ సా శంకర్

**బెజ్జూర్:ఏప్రిల్ 04,:**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా,బెజ్జూర్ మండలం,మార్తిడి గ్రామం,రేషన్ షాపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బెజ్జూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు భూష శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ నిరంతరం బుక్కెడు బువ్వ తినడానికి,అహర్నిశలు కష్టపడుతున్నారు.అలాంటి పేదలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని, తెలంగాణలో ఉన్న పేదలందరికీ సన్నబియ్యం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఏం ఆర్ ఓ, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు భూష శంకర్, మార్కెటింగ్ డైరెక్టర్ ఆత్రం రాజారాం, దుర్గం దాసు, శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రంలో కనుల పండువగా గోమాత కళ్యాణం

**-భక్తులతో పులకించిన అంబాత్రయ క్షేత్రం**
**-గోవే సనాత నానికి మూలం**
**-గోవు సంరక్షణ తోనే ధర్మ రక్షణ**
**-సనాతన ధర్మం ఎక్కడికి పోదు**
**-చట్టాలు మారాలి.హైందవులు జాగృతం కావాలి.**
**-సనాతన ధర్మ పరిరక్షణ ప్రభుత్వాలు రావాలి.**
**-రక్తదానం.వైద్య శిబిరం విజయవంతం**
**బిపీఠాధిపతుల పిలుపు**
**-స్వామిజీ లను దాతలను సన్మానించిన**
**ఆదిపరాశ్రీమంత్రి స్వామి**





**ఉట్కూర్ మండలం** :ఉట్కూర్ నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం బిజ్వర్ గ్రామంలో వెలిసిన అంబాత్రాయ క్షేత్రంలో వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గోమాత కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండువగా జరిగింది.ఈ ఉత్సవాలను తిలకిం చేందుకు వచ్చిన భక్తులతో అంబాత్రయా క్షేత్రం పులకించి పోయింది.తెలంగాణ,ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల నుంచే కాకుండా ఎన్ ఆర్ ఐ లు కు చెందిన వేలాది మంది భక్తులు తరలిరావడంతో అంబాత్రయ క్షేత్రం కిటకిట లాడింది.ఈ ఉత్సవా లకు వివిధ పీఠాధిపతులు వచ్చారు.పీఠాధిపతులు బాల లింగేశ్వర స్వామి,పరమాత్మా నంద స్వామి,చరణ స్వామి,సంగ్రామ మహారాజ్ స్వామి,రాజయ్య స్వామి,అంబికా శివాయోగ స్వామి,దేవిశ్రీ మహారాజ్, మహానందగిరి,గోవర్ధన్ గిరి స్వాములు పంచమా సిద్దలింగ మహాస్వామి భక్తులకు ఉపదేశిస్తు ప్రకృతికి ధర్మానికి మూలం గోవు అని గోవును రక్షిస్తే ధర్మం ప్రకృతి నిలబడుతుందని ఉద్ఘాటించారు. గోవే విశ్వాసానికి మూలం సర్వ దేవతలు గోవులో ఉన్నారని అన్నారు.గోవు పునిత మై నదని గోవును రక్షిస్తే పర్యావరణాన్ని జీవరాశిని పరిరక్షించుకోన్నట్లెన్నని అన్నారు.గోవు లోనే గోవిందుడు,గోవులోనే గోపాలుడు ఉన్నాడని అంతటి ప్రాశస్త్యం గోవుకు ఉందని అన్నారు.గోవు లేనిదే గో మూత్రం, పెడ,పాలు నెయ్యి లేనిదే ఏ శుభకార్యం జరగదని అన్నారు.అంతటి ప్రాశస్త్యం ఉన్న గో సంపద తరిగిపోతునదని ఆందోళన వ్యక్తం చేశారు.సనాతన ధర్మానికి మూలం అయిన గోవుల సంతతిని నిర్మూలిస్తే సనాతన ధర్మం అంతరించి పోతుందని కుట్రలు గతం నుంచి నేటికీ కొనసాగిస్తున్నారని అన్నారు.అందుకు కారణం లేకపోలేదని స్వామీజీలు పేర్కొన్నారు.హిందువుల్లో ఐక్యత లేక పోవడం తోనే దుష్ట శక్తులు పన్నాగాలు పన్నుతున్నాయని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన సనాతన ధర్మంకు వచ్చిన ముప్పు ఏమి లేదని అన్నారు.అలాగని హిందువుల్లో ఐక్యత లేకపోతే ధర్మం పై దాడి జరుగుతూనే ఉంటుందని తెలిపారు.అందు కోసం హిందువులు జాగృతం అయ్యి ధర్మ రక్షణకు కంకణ బద్దులైన ప్రభుత్వాలను తెచ్చుకోవాలని పిలుపు నిచ్చారు.అంబాత్రయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన గోమాత కళ్యాణం సందర్భంగా స్వచ్ఛందంగా నిర్వహించిన రక్తదాన,వైద్య శిబిరాలాను పీఠాధిపతి శ్రీ ఆదిపరాశ్రీ స్వామి ప్రారంభించారు.రక్తదాన శిబిరంలో భక్తులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.అలాగే భక్త బృందం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో అనేక మంది కి చికిత్సలు,పరీక్షలు నిర్వహించి విజయవంతం చేశారు.పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.అంబాత్రయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన గోమాత కళ్యాణం ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ పీఠాధిపతులను ఉత్సవాలకు సహకరించిన దాతలను స్వామి ఆదిత్య పరాస్త్రి స్వామి శాలువాలు, మేమొంటోలతో ఘనంగా సన్మానించారు.గోమాత కళ్యాణం సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి




**నారాయణపేట్ జిల్లా** :13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా.నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి.సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ సంచిత గంగ్వర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు ,పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి. సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్త ంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభిన ంద నలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నా రు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవ ంతం చే యాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (ఎల్బీ) సంచిత్ గంగ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనవసుల వికాసమే భారత దేశ వికాసం

## 4.4.2025 రోజున గిరిజన విద్యార్థుల విద్య అబివృద్ధి కోసం



**ములుగు తేదీ 04 04 2025 శుక్రవారం:**
శ్రీరామ విద్యార్థి నిలయము ప్రవేశ పరీక్షకు 2025 -2026 గాను వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థినిలయాలలో ప్రత్యేక తర్ఫీదును అందిస్తూ అనావాసుల జీవితాలు వెలుగులు నింపేందుకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఇప్పుడు పదవ తరగతి రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. శ్రీరామ విద్యార్థినిలయ ప్రత్యేకతలు . ఇంటర్ డిగ్రీ ఐటి బీఫార్మసీ, ఫార్మసీ డి, ఇంజనీరింగ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ డిప్లమా మొదలైన కోర్సులకు ప్రోత్సాహమును అందించబడును. కంప్యూటర్ విద్య నందు ప్రత్యేక శిక్షణ అందించబడును. ప్రభుత్వ ఉద్యోగుల పోటీ పరీక్షలకు శిక్షణను ఇవ్వబడును. ఆంగ్ల భాష బోధనపై ప్రత్యేక శిక్షణను అందించబడును. ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలోఅందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యం కాదు కాబట్టి కళాశాల విద్యతో పాటు, వృత్తి విద్య కోర్సులకు ప్రత్యక్ష శిక్షణ ఉంటుంది. వనవాసి యొక్క సంస్కృతి ఆటల యందు ప్రోత్సాహము అందించబడును.

ఈ యొక్క సమాచారాన్ని తెలుసుకొనుటకు మీ పరిధిలో గల వివిధ వనవాసి పరిషత్ విద్యాలయాలలో తగు సమాచారాన్ని పొందవచ్చు. సమ్మక్క సార్లమ్మ విద్యార్థి నిలయం తాడ్వాయి నందు పొందవచ్చును, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొమరం భీమ్ విద్యార్థి నిలయం చర్ల నందు పొందవచ్చును. రాంజీ గోండు విద్యార్థి నిలయం బెల్లంపల్లి,
శ్రీ నాగోబా విద్యార్థి నిలయం ఇంద్రవెల్లి, అదిలాబాద్. శ్రీ మల్లికార్జున విద్యార్థి నిలయం
అచ్చంపేట మరియు శ్ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ నిలయం కొత్తగూడెం తెలంగాణ వ్యాప్తంగా అవకాశాన్ని వనవాసి పిల్లలందర అందుకునేలా సహకరించవలసిందిగా వేడుకుంటున్నాం.ఇట్లుములుగు జిల్లా కార్యదర్శి డాక్టర్,మైపతి సంతోష్ కుమార్ గారూ

# ప్రజలందరిపై ఆంజనేయ స్వామీ ఆశీస్సులు ఉండాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్ నగర్ ఏప్రిల్04:**ఫరూఖ్ నగర్ మండలం పిట్టల గడ్డ తాండాలో హనుమాన్ నూతన దేవాలయం, ఆంజనేయ స్వామీ ప్రతిష్ట,ధ్వజస్థంభం ప్రతిస్తాపన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు పాల్గొని స్వామీ వారి ఆశీస్సులు తీర్థ ప్రసాధాలు స్వీకరించడం జరిగింది.ప్రజలందరిపై శ్రీ ఆంజనేయ స్వామీ ఆశీస్సులు ఉండాలని కోరారు..ఆలయ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి ని మరియు బిజెపి నాయకులను షాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్,చేగు సుధాకర్ అప్ప,కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, చౌదరి గూడ మండల అధ్యక్షులు గడ్డమిది రాజు, పిడెం భీమయ్య,బాను, చందర్ నాయక్,అమూర్ నాయక్, టిక్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, సందీప్, నవీన్, హరీష్, నితిన్, తదితరులు ఉన్నారు..

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట అత్యంత పవిత్రమైన కార్యం

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**
**పిట్టలగడ్డ తండాలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం**
**ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్ నగర్ ఏప్రిల్04:**శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం అత్యంత పవిత్రమైన కార్యం అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం కందివనం గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టల గడ్డ తండాలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. హనుమంతుడు హిందూ ధర్మంలో అత్యంత మహోత్తరమైన దేవుడని, ఆయన భక్తి, శక్తి, వివేకం, ధైర్యం, శౌర్యం, అచంచల నిబద్ధతకు ప్రత్యేక అని అభిప్రాయపడ్డారు. నిస్వార్థ సేవతో శ్రీరామచంద్రుడికి ఆయన చేసిన సేవ యావత్ భక్త లోకానికి ఆదర్శనీయమని కొనియాడారు. శ్రీ ఆంజనేయ స్వామిని పూజిస్తే సకల శుభాలు, సంతోషాలు కలుగుతాయని, మానసిక ప్రశాంత నెలకొంటుందని చెప్పారు. ఇందులో భాగంగానే తండావాసులు అంజయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, బుగ్గ కృష్ణ, మహేష్, మాజీ సర్పంచులు శివ జ్యోతి, అమృ నాయక్, స్థానికులు శివ శంకర్, శంకరయ్య గౌడ్, ఆంజనేయులు, యాదయ్య, నాగరాజు, లక్ష్మణ్ నాయక్, రాజు, రమేష్, వెంకటేష్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**:-మరిపెడ :**భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ నిర్వహించిన మరిపెడ సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసింది. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు హామీలిచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పింది. కానీ, ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఇచ్చిన హామీలే.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్నారు. దాదాపు 1.65 కోట్ల మంది బీసీలకు సంబంధించిన అనేక హామీలు కాంగ్రెస్ ఇచ్చింది. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనపై విసిగిపోయిన ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటేశారు.
రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి చేసుకుంది. కానీ, బీసీలకు హామీల విషయంలో ఏదీ చేయలేదు.గతంలో 50 శాతం ఉన్న బీసీలకు గాను 12 శాతం రిజర్వేషన్లు ఉంటే.. అందులో 10 శాతం ముస్లింలను చేర్చారు.ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందులో ఎంఐఎం నాయకులకు మేలు చేయాలని చేస్తోంది. ఇదే రేవంత్ ప్రభుత్వం కుట్ర.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఐపీ పెట్టారు. ప్రజలను అనేక హామీలతో ఓట్లు గుంజుకొని అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అప్పుపుట్టడం లేదని మోసం చేస్తున్నారు.రానున్న ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా తీర్పునివ్వడం ఖాయం.42% రిజర్వేషన్లు అమలైతే దాదాపు 23,000 మంది బీసీలు ప్రజాప్రతినిధు లుగా ఎన్నికయ్యే అవకాశం ఉంది.కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ, కేంద్రంపై నెపం నెట్టేందుకు ప్రయత్నిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువుల పరిరక్షణ, హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొట్టడం, మూసీ సుందరీకరణ పేరుతో కాలం గడిపి, ప్రజలను ఇబ్బందిపెట్టారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కోటి 65 లక్షల మంది బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తీవ్రంగా నష్టపోయి ఆగ్రహంతో ఉన్నారు. కేంద్రానికి బిల్లు తీర్మానం పంపకుండానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఉంది. రాష్ట్రంలో రిజర్వేషన్లు శాస్త్రీ యంగా ఉంటే కోర్టు కూడా అంగీకరిస్తుంది. కాని, బీసీల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేకుండా రిజర్వేషన్ల పేరుతో మభ్య పెడుతున్నారు.అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గంగాధర జనార్ధన్ జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్గౌ గౌడ్ ,జక్కుల నాగరాజు గారు వె న్ను సాగర్ బొమ్మన పల్లి నాగరాజు తది తరులు పాల్గొన్నారు

# శాంతి యుత నిరసన ర్యాలీ మరియు శాంతి యుత నిరసన ధర్నా ను విజయవంతం చేయండి

**మ్యారామ యాడీ పేరు మీద విగ్రహ ఆవిష్కరణ చేయాలి**
**డోర్నకల్ అసెంబ్లీ లైవ్ ఇన్చార్జి బానోత్ ప్రవీణ్ నాయక్**



**:-మరిపెడ :**లంబాడీల ఐక్యవేదిక మరిపెడ మండలం ఇన్చార్జి గూగులోతు దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీల ఐక్య వేదిక మరిపెడ మండల కార్యాలయం లో శాంతి యుత నిరసన ర్యాలీ మరియు శాంతి యుత నిరసన ధర్నా యొక్క గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ నియోజకవర్గ లంబాడీల ఐక్య వేదిక ఇంచార్జ్ ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథి గా హాజర య్యా రు.లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ సూచనల మేరకు ఏప్రిల్ నెల ఆరవ తారీకు న తలపెట్టిన శాంతియుత నిరసన ర్యాలీ మరియు శాంతియుత నిరసన ధర్నా కు లంబాడీ సంఘాల ప్రతినిధులు కచ్చితంగా ప్రతి ఒక్కరు హాజరవ్వాలని కోరడం జరిగింది.మన అందరికీ తెలిసిన విధంగా మాకుల భావసింగ్ బావ క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి పేరు మీద పూజలు జరుగుతున్నాయి దాని పక్కనే దండి మ్యారామ యాడీ పేరు మీద ఆదివాసి గిరిజన లంబాడీలు తమ యొక్క మొక్కలను యాట పోతుల రూపంలో కోళ్ల రూపంలో చెల్లించుకుంటా ఉంటారు అతి పురాతనమైన దండి మ్యారామ యాడీ గుడిని పెద్దగా కట్టిన పిమ్మట అట్టి దేవాలయంలో జగజ్జనని దండి మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ లేదా జగజ్జనని జగదాంబ మాత పేరు మీద విగ్రహావిష్కరణ జరగాల్సి ఉండగా ఆదివాసి గిరిజన లంబాడీలను కించపరిచే విధంగా సభ్య సమాజం ముందు లంబాడీలను అవమానించి మారెమ్మగా కొత్త విగ్రహాన్ని ప్రతిష్ట కు పూనుకున్న కారకులను వెంటనే విధుల నుండి తొలగించాలని అలాగే 40 లక్షల ఆదివాసి గిరిజన లంబాడీల మనోభావాలను కించపరిచిన సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అలాగే విగ్రహా ప్రతిష్ట కేవలం జగజ్జనని దండి మారాయా యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని జగదంబ మాత పేరు మీద విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం చేయాలని కోరడం జరిగినది లేనియెడల అట్టి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని అడ్డుకుంటాని లంబాడీల ఐక్య వేదిక ద్వారా హెచ్చరిస్తున్నామని తెలిపారు.దీనికి సంబంధించి జిల్లాలో ఉన్న లంబాడీ కుల సంఘాల నాయకులు అందరిని సంప్రదించడం జరిగిందని అన్ని కుల సంఘాల నాయకులు వస్తామని మాటివ్వడం జరిగిందని తెలియజేశారు.ఇప్పటివరకు మద్దతు తెలిపిన సంఘాలలో ముఖ్యంగా గోర్ సభ, లంబాడి హక్కుల పోరాట సమితి, లంబాడి హక్కుల పోరాట సంఘం అలాగే టెస్టా ఉద్యోగ సంఘం మరియు సేవాలాల్ సేన నాయకులు మద్దతు తెలిపారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల సెక్రెటరీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడ్ బిడ్ గ్రామంలో పెద్ద చెరువులో జాతీయ ఉపాధి

**హామీ పథకంలో పనిచేసినటువంటి ఉపాధి కూలీలకు రమ్య ప్రసాద్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచిత మించి నీటి. మినరల్ వాటర్ ను 450 మంది కూలీలకు సరఫరా అందిస్తున్నటువంటి కీర్తిశేషులు గౌరవ బీజంకి రమ్య ప్రసాద్ గారి జ్ఞాపకార్థం మినరల్ వాటర్ ను అందిస్తున్నటువంటి వారి యొక్క కుటుంబ సభ్యులు,,, దివ్య సాయి రెడ్డి కుమార్తె మరియు ధర్మ తేజ రెడ్డి కుమారుడు, రమ్య గురు ప్రసాద్ రెడ్డి యాదవ్ కుటుంబ సభ్యులు**



**నిర్మల్ జిల్లా :** ఏడ్ బిడ్ గ్రామంలో పెద్ద చెరువులో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన టువంటి ఉపాధి కూలీలకురమ్య ప్రసాద్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచిత మించి నీటి. మినరల్ వాటర్ ను 450 మంది కూలీలకు సరఫరా అందిస్తున్నటువంటి కీర్తిశేషులు గౌరవ బీజంకి రమ్య ప్రసాద్ గారి జ్ఞాపకార్థం మినరల్ వాటర్ ను అందిస్తున్నటువంటి వారి యొక్క కుటుంబ సభ్యులు,,, దివ్య సాయి రెడ్డి కుమార్తె మరియు ధర్మ తేజ రెడ్డి కుమారుడు,%ణా%, రమ్య గురు ప్రసాద్ రెడ్డి యాదవ్ కుటుంబం గారి యొక్క సౌజన్యంతో స్వచ్ఛందంగా గత పోయిన సంవత్సరం నుండి ఈ సంవత్సరం కూడా జాతీయ ఉపాధి హామీ ప్రజలు మరియు పనిచేస్తున్న కూలీలకు స్వచ్ఛందంగా మినరల్ వాటర్ నేటి ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సాదుల సాయి నాగన్న శ్రీకాంత్ రెడ్డి లక్ష్మణ్ సాదుల లక్ష్మణ్ చాకలి చిన్నారెడ్డి గోత్రాల లక్ష్మణ్ మరి కూలీలు ఉపాధి హామీ ప్రజలు వీరితోపాటు ఫౌండర్ చైర్మన్ రమ్య గురు ప్రసాద్ రెడ్డి యాదవ్ పాల్గొనడం జరిగినది

## ప్రజలు బీజేపీకి అనుకూలంగా వున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకువెళ్ళండి

**యెండల లక్ష్మీనారాయణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**బీజేపీ రంగారెడ్డి జిల్లా :**అధ్యక్షులు శ్రీ పతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన శంషాబాద్ లోని ఎమ్ ఎస్ గార్డెన్ జరిగిన జిల్లా పదాధికారుల సమావేశంలో పాల్గొనడం జరిగిందిఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణపాల్గొన్నారు మరియు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి డాక్టర్ ప్రేమ్ రాజ్ అందె బాబయ్య తదితరులు పాల్గొన్నారు యెండల లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు అనతికాలంలోనే విసిగెత్తి ఉన్నారని,మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజ లను మోసం చేసిందని,ప్రత్యామ్నాయంగా బీజేపీ పార్టీని వుందని,బీజేపీ పార్టీ చెప్పిందే చేస్తుందని ప్రజలు విశ్వశిస్తున్నారని అందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఓటు వేసేందుకు ప్రజలు అను కూలంగా వున్నారనీ అందుకు బీజేపీ నాయకులు గెలుపే లక్ష్యంగా ముందుకువెళ్ళలని సూచించారు.

## ఘనంగా గుర్రంపోడు గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు




**గుర్రంపోడు:ఏప్రిల్ 04**
:గుర్రంపోడు మండల కేంద్రంలోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ రమేష్ రెడ్డి,కరస్పాండెంట్ శిరీషా రెడ్డి మాట్లా డుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు వారికి ఇంటి వద్ద సభ్యత సంస్కారాలు నైతిక విలువలను నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో గడిపే సమయం కంటే ఇంటి వద్దనే ఎక్కువ సమయం గడుపుతారని కావున తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల భవిష్యత్తు కోసం రోజులో కొంత సమయాన్ని వారితో గడిపి చదువుతోపాటు సంస్కారం, మానవీయ విలువలను, కుటుంబ సభ్యులు మరియు బంధువుల సంబంధ బాంధవ్యాలను గురించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పాఠశాలలో ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉన్నదని తెలియజేశారు. గుర్రంపోడు మండల కేంద్రంలో అనతి కాలంలోనే తమ పాఠశాల అభివృద్ధికి సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ రమేష్ రెడ్డి,కరస్పాండెంట్ శిరీష రెడ్డి,జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు బహుమతులను అందజేశారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుకలను అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉమారాణి,రాజశేఖర్ రెడ్డి, యాదగిరి,శాలిని,స్వామి, యమున,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ రుణాలివ్వాలని ఏప్రిల్ 7న ఛలో గిరిజన సంక్షేమ భవన్

## గిరిజన సంఘాల జేఏసీ పిలుపు



**:-మహబూబాబాద్ :**ట్రైకార్ లో 2019-21 సంవత్సరాల్లో శాంక్షన్ అయి చెక్కులు సిద్ధంచేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడని లబ్ధిదారులు ఏప్రిల్ 7 న హైదరాబాదులోని గిరిజన సంక్షేమ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని గిరిజన సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్,తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ లు విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ
రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రై కార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందనే అనుమానాలు కలుగుతున్నా యన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులోనుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్ధిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు.30 వేల మంది గిరిజన యువతీ యువకులకు రుణాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయకుండా రద్దు చేయాలనే కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతోందని అన్నారు.వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు కొత్తగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి వెళితే ఇప్పటికే రుణాలు తీసుకున్నట్టు చూపిస్తూ ఆన్ లైన్ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని ఆరోపించారు.దీనితో వేలాది మంది గిరిజన యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పతకాన్ని ప్రారంభించింది. గత 50 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకార్ సమస్త ద్వారా గిరిజన యువతి యువకులకు రుణాలు మంజూరు చేస్తున్నారని అటువంటి ట్రైకార్ సంస్థను నిర్వీర్యం చేయడానికే రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేసిందని ఆరోపించారు. ట్రై కార్ సంస్థలో యూనిట్ కాస్ట్ 50 వెలనుండి 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా రాజీవ్ యువ వికాసం లో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ది కొరకే దరఖాస్తుల గడువును కూడా తక్కువ సమయం ఇచ్చిందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకపోతే ఏప్రిల్ 7 వ తేదీన చలో గిరిజన సంక్షేమ భవన్ ముందు శాంతియుతంగా నిరసన చేపడుతున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రైకార్ లబ్ధిదారులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జట్టు ఆశ్రమం పార్వతీపురం ఉగాది పురస్కారం అందుకున్న జే.బి.తిరుమలాచార్యులు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 4,** కవిగా,సంస్కృత ఉపాధ్యాయుడిగా,సాలూరు సాహితీ మిత్ర బృందం వ్యవస్థాపక అధ్యక్షులు గా,సంస్కృతాన్ని కాపా డుకోవాలి అని పిలుపునిచ్చారు జట్టు ఆశ్రమం పార్వతీపురం ఉగాది పురస్కారాన్ని పొందారు జె.బి. తిరుమలాచార్యులు. జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖులు ప్రశంశలు కురిపించారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, ఏప్రిల్ 4** :కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన,బోడ బీరప్ప అనారోగ్యంతో చనిపోయాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు,ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేంద్రము,నాగయ్య, కృష్ణయ్య,బీరప్ప,మల్లేష్, జంగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ 2 వ, వార్డ్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**కల్వకుర్తి : ఏప్రిల్ 4** కల్వకుర్తి,మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సి సి రోడ్డు పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో కల్వకుర్తి పట్టణం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, నాయకులు పాండురంగా రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ పునాది నిర్మాణ పనులకు ఆర్థిక సహాయం



**నాగర్ కర్నూల్ జిల్లా, వెల్దండ : ఏప్రిల్ 4** వెల్దండ మండలం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గుండాల గ్రామంలో ఉన్న డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహ పునాది పనుల సహాయ నిమిత్తం యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గుండాల గ్రామ స్థానిక నాయకులు,యువజన సంఘం నాయకులు తదితరుల ఆధ్వర్యంలో పునాది నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలోయెన్నం శ్రీకాంత్ రెడ్డి,కొమ్ము కృష్ణ,కొమ్ము అంజ య్య,కొమ్ము శేఖర్, కొమ్ము పెద్దయ్య,కొమ్ము లక్షమయ్య, కొమ్ము శ్రీను,కొమ్ము అంజయ్య,దొడ్డి నరసింహ, పెరుమల్ల ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బుద్ధుని జయంతి

## ఉత్సవాలు నిర్వహించుటకు ఉత్సవ కమిటీ ఎన్నిక



**సిర్పూర్ (టి):ఏప్రిల్ 04,:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో సిర్పూర్ తాలూకా భారతీయ బౌద్ధమహాసభ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం, అభిమానులు సమావేశమై మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్, డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 119వ పెండ్లి రోజును పురస్కరించుకొని చిత్రపటాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేయడం జరిగింది.భీహార్ రాష్ట్రంలోని మహా బోధి మహా విహార్ ఇతరుల నుండి బౌద్ధు లకు అప్పగించవలసిందిగా భారీ ర్యాలీతో వెళ్లి సిర్పూర్ తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం డాక్టర్ బిర్ అంబేద్కర్ జయంతి మరియు భగవాన బుద్ధుని జయంతి ఉత్సవాలు విజయవంతం చేయుటకు సిర్పూర్ తాలూకా ఉత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉత్సవ కమిటీ. అధ్యక్షులు దుర్గం విక్రమ్. ఉపాధ్యక్షులు దుర్గం జనార్ధన్, ఝాడి శివరాం, నవీన్ రాంటకే తిరుపతి, దుర్గే. రాజారం, దుర్గ. సూరజ్, ఒంద్రే. ప్రేమ్నందజనరల్ సెక్రెటరీ. మానేపలి. ప్రభాకర్, కోశాధికారి కొండగుర్లే, కొండ గొర్లె హీరామన్, పిప్రే ప్రభాకర్ తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రత్న శ్రీకాంత్, బసరకార్ విశ్వనాథ్, నగ్రాడే రాజు, ఫూల్ ఝాలే నాదేవ్, దుర్గం తిరుపతి, తాక్ సండే. దేవిదాస్, దుర్గం. తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు...

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా : ఏప్రిల్ 4,** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సన్న బియ్యం పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పటికే అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక మరింత ముందుకు తీసుకుపోవడానికి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ



వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు, పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో 57 శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల (రేషన్ షాప్) దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రాబోయే రెండు రోజుల్లో పంపిణీ చేయాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా ప్రత్యేకంగా శ్రద్ద వహించి పంపిణీ చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారులు శ్రీనివాస్, గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కూరపాటి జయరావుని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు



**మధిర మున్సిపాలిటీ:ఏప్రిల్ 4,** :ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కూరపాటి జయరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకి బలమైన గాయం కావడంతో ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పటల్ నందు బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. అందువలన వారిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు పరామర్శించి, వారి రిపోర్ట్స్ ను అన్ని పరిశీలించి సంబంధిత వైద్యులతో మాట్లాడి, మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. వీరి వెంట టి ఏ సి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్, మందడపు నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా



**మధిర మున్సిపాలిటీ: ఏప్రిల్ 4,** :ఆర్టీసీలో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కొరకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మదిర డిపో వద్ద తమ నిరసనను తెలియజేసి డిపో మేనేజర్ కు తమ సమస్యల మీద మెమోరండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు బిక్షపతి, పకీరయ్య, వెంకటేశ్వర్లు, అప్పారావు, రమేష్ కుమార్, సిహెచ్ వెంకటేశ్వరరావు, అబ్బూరి శ్రీను, కృష్ణారావు, కే వెంకటేశ్వర్లు, యాదగిరి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీనియర్ కళాకారులను సన్మానించిన సుమిత్ర అసోసియేషన్



**మధిర మున్సిపాలిటీ:ఏప్రిల్ 4** మధిర మున్సిపాలిటీ లో గల కోదండ రామాలయంలో సుమిత్ర అసోసి యేషన్ వారి ఆధ్వర్యంలో జరుగు తున్న సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా సీనియర్ కళాకారులు,రంగస్థలం కళాకా రులు, బొబ్బిళ్ళ సాయిని రంగస్థల కళాకా రుల అధ్యక్షులు పుతుం బాక శ్రీకృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్, సుమిత్ర అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరాజు కలిసి సన్మానించడం అయినది.

# దయాకర్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి



**సైదాబాద్ : ఏప్రిల్ 04,** :సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్టేట్ ఎస్సీ సెల్ కన్వీన ప్రఫుల్,శ్వరూప్,హర్ష, వికాస్ దళిత నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు ఈ సందర్భంగా సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ.. పే దల పెన్నిధి, అన్న అంటే నేనున్నా నంటు కార్యకర్తలకు బరోస ఇచ్చే నాయకుడు అని అన్నారు.

# నష్టపరిహారం చెల్లించాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన రెబ్బెన రైతులు




**బెజ్జూర్:ఏప్రిల్ 04,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామంలోపాత రోడ్డును నూతనంగా వెడల్పు తో రోడ్డు నిర్మిస్తున్నారు..నిర్మాణ క్రమంలో గ్రామస్తుల వ్యవసాయ భూములు కోల్పోవడం జరుగుతుంది.. కాంట్రాక్టర్ రైతులకు సమాచారం ఇవ్వకుండా తన ఇష్టానుసారంగా రోడ్లు వెడల్పుతో నిర్మిస్తున్నారు..రైతులు తీవ్రంగా భూములు కొల్పు తున్నాము.రోడ్డు నిర్మాణ క్రమంలో కోల్పోతున్న రైతులకు నష్టపరం అందించాలని గ్రామస్తులు బెజ్జూర్ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు..ఈ కార్యక్రమం లో మామిడిపెల్లి మధునయ్య, ఎల్కటూరి నరేష్, సిద్దల లక్ష్మణ్, వెంకటేష్,తిరుపతి, హరీష్, బిమేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

# బాన్సువాడ లో త్రాగునీటి కోసం గ్రామస్తుల తిప్పలు

**పలుమార్లు విన్నవించిన పట్టించుకోని అధికారులు**



**సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 04** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని డోంగ్ బాన్సువాడ గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రమైంది. భూగర్భ జలాలు అడుగంటడంతో, త్రాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు చెడిపోయి 15 రోజులు గడుస్తున్న పట్టించుకోని పంచాయతీ అధికారులు. పలుమార్లు చెప్పినా సమస్య పరిష్కరించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సమీపంలోని పంట పొలాల్లో నుంచి నీళ్లను తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. డోంగ్ బాన్సువాడలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న,సమస్య తీవ్రంగా ఉండి మంచినీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే, అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టకుండా కేవలం కార్యాలయాలకే పరిమితమై సమీక్షలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని, అధికారులు చెప్పినప్పటికీ దానికి, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితికి పొంతన లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఎక్కడ చూసినా తీవ్ర నీటి ఎద్దడితో త్రాగునీటి సమస్య తలెత్తినా అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి,కనీసం ట్యాంకర్ల ద్వారా నీరందించినా కొంతలో కొంతైనా ఉపశమనం కలుగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా మంచినీళ్లు అందించండి మహాప్రభో అంటూ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# 2025 బార్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా తిళ్ళ జగన్నాథ రావు ఎన్నిక



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 4** సాలూరు నాయవాదులకు వారి బార్ అసోసియేషన్ కు శుక్రవారం ఉదయం జరిగిన ఎన్నికలు లో తీళ్ళ జగన్నాధ రావు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా 2025 సంవత్సరం నకు ఎన్నిక అయ్యారు. మిగిలిన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడం జరిగింది వైస్ ప్రెసిడెంట్ గా, బొత్స శ్రీనివాసరావు , జనరల్ సెక్రటరీ గా సత్యవరపు శ్రీనివాస రావు , జాయింట్ సెక్రటరీ గా ఎన్ .భాస్కరరావు , లైబ్రరీ సెక్రటరీ గా కోట లక్ష్మణరావు , ట్రెజరర్ గా రావాడ రామకృష్ణ రావు ఎన్నిక అయ్యారని ఎలక్షన్ ఆఫీసర్, బార్ అసోసియేషన్, తెలిపారు.పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజ సేవే లక్ష్యంగా వాసవి క్లబ్ ప్రయాణం



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ఏప్రిల్ 4,** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్ విజయం,వాసవి క్లబ్ వనితాశ్రీ వారి ఆద్వర్యం లో ఉప్పల వేంకటేశ్వర రావు గీతా గార్డెన్స్,బొడ్డ వలస లో మన సంస్కృతి,సంప్రదాయాలకు అనుగుణంగా తెలుగు సంవత్సరాది వేడుకలు అత్యంత వైభవం గా నిర్వహించారు.పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.డాక్టర్ హేమా నాయక్ ఆద్వర్యం లో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామారావు,డిస్ట్రిక్ట్ గవర్నర్ కుసుమంచి వెంకటరావు,ఇంటర్నేషనల్ జనరల్ సెక్రటరీ అత్మకూరి సతీష్,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ ఏ.వి.ఎస్.శేఖర్,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ బి.సన్యాసి రావు,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజర ర్ ఎం. సి.హెచ్.గుప్తా, వైస్ గవర్నర్ ముత్యాలయ్య,రీజనల్ చైర్ పర్సన్ డా.జి.రవి కుమార్, రీజనల్ సెక్రటరీ, ఏ.వి.సత్యనారాయణ,జోన్ చైర్ పర్సన్ పేర్ల రమా లీల,వాసవి క్లబ్ విజయం సాలూరు ప్రెసిడెంట్ కోలగట్ల గోపి,సెక్రటరీ అవ్వా మంగ రాజు, ట్రెజరర్ గ్రంధి దుర్గాప్రసాద్,వాసవి వనితా శ్రీ ప్రెసిడెంట్ అరిశెట్టి సరోజ,సెక్రటరీ కోలగట్ల రమా దేవి, ట్రెజరర్ ఉప్పల సాయి లలిత తో పాటు ఆర్య వైష్య సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.కార్యక్రమం ఉల్లాసం గా ఉత్సాహం గా జరిగింది.

# మేకల నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**గుర్రంపోడు:ఏప్రిల్ 04** :గుర్రంపోడు మండల పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వద్దిరెడ్డిగూడెం గ్రామంలోని మేకల నాగిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. మేకల నాగిరెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి,చింత రెడ్డి యా దగిరి రెడ్డి,రాజేష్ రెడ్డి, కూనూరు సైదిరెడ్డి,వేముల యాదయ్య,మేకల కోటిరెడ్డి, శ్రీరాము లు,ఆవుల కుమార్, వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి,షేక్ అమీర్, వంగూరి మహేష్,అంజి పాల్గొన్నారు.

# కోల్‌కతా వైభవంగాభారీ స్కోర్లకు మారుపేరుగా నిలిచే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ముచ్చటగా మూడో ఓటమి



కోల్‌కతా: భారీ స్కోర్లకు మారుపేరుగా నిలిచే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ముచ్చటగా మూడో ఓటమి. ఎప్పటిలేనే మరోసారి బ్యాటర్ల వైఫల్యం రైజర్స్‌ను దెబ్బతీసింది. అటు ముంబై చేతిలో ఘోర ఓటమి తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) మాత్రం ఘనంగా పుంజుకుంది. అన్ని విభాగాల్లో అద్భుతంగా రాణించిన ఈ జట్టు గురువారం సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 80 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. రైజర్స్‌పై కేకేఆర్‌కు ఇది వరుసగా ఐదో గెలుపు. ముందుగా కోల్‌కతా 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 60), రఘువంశీ (32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 50) అర్ధసెంచరీలతో సత్తా చాటగా, కెప్టెన్ అజింక్యా రహానే (27 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 38), రింకూ సింగ్ (17 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 32 నాటౌట్) అదరగొట్టారు. ఛేదనలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (3/22), పేసర్ వైభవ్ అరోరా (3/29)ల ధాటికి సన్‌రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకే కుప్పకూలింది. క్లాసెన్ (33), కమిందు మెండిస్ (27) ఫర్వాలేదనిపించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా వైభవ్ అరోరా నిలిచాడు.వికెట్లు టపటపా..: భారీ ఛేదనలో సన్‌రైజర్స్ బ్యాటర్లు పూర్తిగా తేలిపోయారు. వరుస విరామాల్లో వికెట్లు తీసిన కేకేఆర్ బౌలర్లు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ధనాధన్ హిట్టింగ్‌తో చెలరేగే ఓపెనర్లు హెడ్ (4), అభిషేక్ (2)లతో పాటు ఇషాన్ కిషన్ (2) తొలి మూడు ఓవర్లలోనే పెవిలియన్ చేరారు. అప్పటికి జట్టు స్కోరు 9 పరుగులు మాత్రమే. తొలి మ్యాచ్ ఆడిన పేసర్ వైభవ్ ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే హెడ్‌ను అవుట్ చేయగా.. తన తర్వాతి ఓవర్‌లోనే ఇషాన్ పనిబట్టాడు. రెండో ఓవర్‌లో అభిషేక్‌ను హర్షిత్ రాణా పాకిస్తాడు. ఈ దశలో నితీశ్ (19), కమిందు నాలుగో వికెట్‌కు 35 పరుగులు జోడించారు. ఏడో ఓవర్‌లో కమిందు 6,4,6తో చెలరేగినప్పటికీ నితీశ్ వికెట్‌ను కోల్పోయింది. కుదురుకున్నట్టు కనిపించిన కమిందు స్పిన్నర్ నరైన్ ఓవర్‌లో వెనుదిరిగాడు. ఇక వరుణ్ రాకతో రైజర్స్ ఇబ్బందులు పెరిగాయి. ముందుగా అనికేత్ (6)ను వరుణ్ అవుట్ చేశాడు అయితే క్రీజులో క్లాసెన్ ఉండడంతో రైజర్స్ ఆశలు వదులుకోలేదు. అందుకు తగ్గట్టే అతడు కూడా భారీ షాట్లతో చెలరేగాడు. 14వ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లతో జోరు చూపాడు. కానీ వైభవ్ అతడిని కూడా వెనక్కి పంపి కేకేఆర్ విజయాన్ని ఖాయం చేశాడు. ఆ తర్వాత 16వ ఓవర్‌లో వరుణ్ వరుసగా రెండు వికెట్లు తీయగా.. ఆ వెంటనే రస్సెల్ చివరి వికెట్‌ను పడగొట్టి 20 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.చివర్లో జోరు..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు డికాక్ (1), నరైన్ (7) మరోసారి విఫలమయ్యారు. 16 పరుగులకే ఈ జోడీ వెనుదిరిగినా మిడిలార్డర్ ఆదుకునే ప్రయత్నం చేసింది. అయితే 15వ ఓవర్లలో జట్టు 122/4తో ఉన్న దశలో 180 స్కోరు కూడా కష్టమే అనిపించింది. కానీ చివర్లో వెంకటేశ్ అయ్యర్ విధ్వంసానికి జట్టు అద్భుతంగా పుంజుకుని సవాల్ విసిరే స్కోరు సాధించింది. డెత్ ఓవర్లలో రైజర్స్ బౌలర్ల వైఫల్యం కారణంగా ఆఖరి ఐదు ఓవర్లలో కేకేఆర్ 78 పరుగులు రాబట్టింది. ఆరంభంలో కెప్టెన్ రహానె ఎదురుదాడికి దిగి బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. అతడికి యువ బ్యాటర్ రఘువంశీ చక్కటి సహకారం అందించడంతో కేకేఆర్ స్కోరు గాడిన పడింది. రహానె వీలుచిక్కినప్పుడల్లా అద్భుత సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. వీరి జోరుకు పవర్‌ప్లేలో 53/2 స్కోరుతో ఫర్వాలేదనిపించింది. 11వ ఓవర్‌లో రఘువంశీ వరుసగా 6,4 బాదినా.. రహానె వికెట్‌ను కోల్పోయింది. దీంతో మూడో వికెట్‌కు 81 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే 30 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసిన రఘువంశీని స్పిన్నర్ కమిందు అవుట్ చేశాడు. ఐపీఎల్‌లో అతడికిదే తొలి వికెట్. అంతకుముందే అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను నితీశ్ జారవిడిచాడు. ఈ స్థితిలో వెంకటేశ్ అయ్యర్-రింకూ సింగ్ జోడీ బాధ్యత తీసుకుంది. అయితే పిచ్‌ను అర్థం చేసుకునేందుకు వీరు కాస్త సమయం తీసుకోవడంతో 12-15 ఓవర్ల మధ్య 25 పరుగులే వచ్చాయి. కానీ 16వ ఓవర్‌లో చెరో ఫోర్‌తో పరుగుల వేట మొదలైంది. హర్షల్ వేసిన ఆ ఓవర్‌లో రింకూ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. 18వ ఓవర్‌లో అయ్యర్ 4,4.. రింకూ సిక్సర్‌తో 17 రన్స్ వచ్చాయి. కమిన్స్ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లోనైతే అయ్యర్ 4,6,4,4తో 21 రన్స్ రాబట్టాడు. అటు 25 బంతుల్లోనే ఎస్ఆర్‌హెచ్‌పై వరుసగా మూడో ఫిఫ్టీని కూడా పూర్తిచేశాడు. అలాగే చివరి ఓవర్‌లో తొలి రెండు బంతులను 6,4గా మలిచినా మూడో బంతికి అనికేత్ క్యాచ్‌తో అయ్యర్ వెనుదిరిగాడు. అప్పటికే ఐదో వికెట్‌కు 41 బంతుల్లోనే 91 పరుగుల భారీ భాగస్వామ్యం జత చేరింది. ఇదే ఓవర్‌లో రస్సెల్ (1) రనౌటైనా 13 రన్స్ చేసిన కేకేఆర్ 200 మార్క్‌ను అందుకోగలిగింది.స్కోరుబోర్డుజికోల్‌కతా: డికాక్ (సి) జీషన్ (బి) కమిన్స్ 1, నరైన్ (సి) క్లాసెన్ (బి) షమి 7, రహానె (సి) క్లాసెన్ (బి) జీషన్ 38, రఘువంశీ (సి) హర్షల్ (బి) కమిందు 50, వెంకటేశ్ (సి) అనికేత్ (బి) హర్షల్ 60, రింకూ (నాటౌట్) 32, రస్సెల్ (రనౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 20 ఓవర్లలో 200/6బీ వికెట్ల పతనం: 1-14, 2-16, 3-97, 4-106, 5-197, 6-200బీ బౌలింగ్: షమి 4-0-29-1, కమిన్స్ 4-0-44-1, సిమర్‌జీత్ 4-0-47-0, జీషన్ 3-0-25-1, హర్షల్ 4-0-43-1, కమిందు 1-0-4-1.సన్‌రైజర్స్: హెడ్ (సి) హర్షిత్ (బి) వైభవ్ 4, అభిషేక్ (సి) వెంకటేశ్ (బి) హర్షిత్ 2, ఇషాన్ (సి) రహానె (బి) వైభవ్ 2, నితీశ్ (సి) నరైన్ (బి) రస్సెల్ 19, కమిందు (సి/సబ్) అనుకూల్ (బి) నరైన్ 27, క్లాసెన్ (సి) అలీ (బి) వైభవ్ 33, అనికేత్ (సి) వెంకటేశ్ (బి) వరుణ్ 6, కమిన్స్ (సి) హర్షిత్ (బి) వరుణ్ 14, హర్షల్ (సి అండ్ బి) రస్సెల్ 3, సిమర్‌జీత్ (బి) వరుణ్ 0, షమి (నాటౌట్) 2బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 16.4 ఓవర్లలో 120 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-4, 2-9, 3-9, 4-44, 5-66, 6-75, 7-112, 8-114, 9-114, 10-120బీ బౌలింగ్: వైభవ్ అరోరా 4-1-29-3, హర్షిత్ రాణా 4-0-40-1.

# ప్లాట్‌ఫామ్ టికెట్ ఎందుకు పెట్టారంటే



ఇండియాలో రైళ్లలో వెళ్లే సంఖ్య ఎక్కువే. సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారు రైళ్లను ఎంచుకుంటారు. ప్రతీ రోజు కోట్లాది మంది ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తుంటారు. సాధారణంగా ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు రైల్వేస్టేషన్‌కు వెళుతుండగా.. మరికొందరు వారిని సాగనంపేందుకు స్టేషన్లకు వెళుతుంటారు. అయితే రైల్లో ప్రయాణం చేయని వ్యక్తులు తప్పనిసరిగా ఫ్లాట్ ఫామ్ టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది దశాబ్దాల నుంచి ఉంటున్న నిబంధన. ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో ఫ్లాట్ ఫాం టికెట్ ధర రూ.10. ఈ టికెట్‌ను తీసుకుంటే దాదాపు రెండు గంటల పాటు రైల్వే స్టేషన్‌లలో ఉండొచ్చు. ఇంతకీ ఫ్లాట్ ఫాం టికెట్ కచ్చితం ఎందుకు.. ఒకవేళ ఈ టికెట్‌ను తీసుకోకపోతే ఏం జరుగుతుంది. ఫ్లాట్ ఫామ్ టికెట్ వెనక అసలు ఉద్దేశం ఏంటో ఇప్పుడు చూద్దాం.ఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశంఫ్లాట్ ఫామ్ టికెట్ ప్రధాన ఉద్దేశం రైల్వే స్టేషన్‌లో రద్దీని తగ్గించడమే. రైళ్లల్లో ప్రయాణం చేయని వ్యక్తులు వారి బంధువులను సాగనంపేందుకు స్టేషన్లకు వస్తుంటారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్లలో రద్దీ అధికంగా ఉంటుంది. రద్దీని నివారించడానికే ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. 1950 నుంచి ఈ విధానం అమలులో ఉంది. రద్దీని నియంత్రించడానికి, భద్రతను పెంపొందించడానికే ఈ విధానాన్ని రూపొందించారు. న్యూఢిల్లీ, హౌరా, చెన్నై సెంట్రల్ వంటి పెద్ద స్టేషన్‌లలో రోజుకు లక్షలాది మంది ప్రయాణిస్తుంటారు. వీరిని సాగనంపేందుకు చాలా మంది వస్తుంటారు. ఈ క్రమంలో ఫ్లామ్‌ఫామ్‌ను టికెట్‌ను కచ్చితం చేశారు. ఈ టికెట్ లేకుండా ప్రవేశిస్తే రద్దీ అధికమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ టికెట్ తీసుకున్న వారి వివరాలు రికార్డు అవుతాయని.. అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో సహాయపడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.టికెట్ తీసుకోకపోతే జరిగే పరిణామాలుఫ్లాట్‌ఫామ్ టికెట్ లేకుండా రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశిస్తే జరిమానా తప్పదు. భారత రైల్వే చట్టం 1989, సెక్షన్ 55 ప్రకారం ఫ్లాట్ ఫామ్ టికెట్ లేకుండా ప్రవేశం నిషేధం. ఫ్లాట్‌ఫామ్ టికెట్ లేని వారు టికెట్ చెకింగ్ సిబ్బందికి చిక్కితే..రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జరిమానాను చెల్లించని పక్షంలో చట్టమైన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. లేదా స్టేషన్ నుంచి బయటకు పంపించేస్తారు. అంతే కాకుండా టికెట్ లేని వ్యక్తులను అనుమానాస్పదంగా భావించి వారిని విచారించే అవకాశమూ ఉంటుంది. అయితే కొన్ని రైల్వేస్టేషన్‌లలో టికెట్ కౌంటర్లు లేక, ఆన్‌లైన్ టికెట్ సౌలభ్యం సరిగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి.ఈ టికెట్ నుంచి మినాహాయింపు ఎవరికంటేఫ్లాట్‌ఫామ్ టికెట్ విషయంలో పలువురికి మినహాయింపులు కూడా ఉన్నాయి. వికలాంగులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన వారు ఆర్‌పీఎఫ్ అనుమతితో ఫ్లాట్‌ఫామ్ పైకి వెళ్లే వెసులుబాటు ఉంటుంది. కరోనా సమయంలో (2020-2022) రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్ విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేశారు. కరోనా అనంతరం ఫ్లాట్ ఫామ్ టికెట్ యధావిధిగా ప్రారంభమయ్యాయి. యూటీఎస్ యాప్ ద్వారా కూడా ఫ్లాట్‌ఫామ్ టికెట్‌ను కొనుక్కునే వెసులుబాటును కల్పించింది రైల్వే శాఖ.ప్రజలు ఏమంటున్నారుకాగా.. ఫ్లాట్‌ఫామ్ టికెట్‌కు సంబంధించి ప్రజల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. రద్దీని తగ్గించేందుకు ఫ్లాట్‌ఫామ్ టికెట్‌లు ఉపయోగపడతాయని.. కానీ చిన్న స్టేషన్‌లలో ఈ టికెట్ అవసరం లేదని కొందరు చెబుతుండగా... టికెట్ కౌంటర్ల వద్ద క్యూలు, ఆన్‌లైన్ సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు మరికొందరు చెబుతున్నారు.ఫ్లాట్‌ఫామ్ టికెట్ అనేది రైల్వేస్టేషన్‌లో రద్దీని, భద్రతా పరమైన సమస్యలను నియంత్రించేందుకు రూపొందిన విధానం. ఈ టికెట్‌ను తీసుకోకపోతే జరిమానా తప్పదు. అలాగే ఈ విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్ సౌకర్యాన్ని మెరుపరిస్తే ప్రజలకు ఇబ్బందులు అవకాశం ఉంటుంది. ఈ టికెట్ విధానం ద్వారా రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని, భద్రతను కాపాడుతూనే ప్రయాణికుల సౌలభ్యాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి అవసరం ఉంది.

# స్వల్పంగా పెరిగిన బంగారం, వెండి ధరలు..




శుభకార్యాల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. అంతర్జాతీయంగా బంగారం ధరలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఇటీవల కొన్ని నెలలుగా రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధర ఇన్వెస్టర్లకు వరంగా ఉన్నా, కొనుగోలు దారులకు మాత్రం భారంగా మారింది. ఇప్పుడు శుభకార్యాల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గోల్డ్ గ్రాముకు ఒక రూపాయి పెరిగింది. అలాగే వెండి కేజికి రూ. 200 తగ్గింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాట పట్టారు. అన్ని దేశాలకు సుంకాలు విధించారు. దీంతో బంగారం ధర ఆకాశాన్ని తాకనుందనే అభిప్రాయాన్ని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధర రూ. 85 వేలు దాటిపోయింది. ఇక ఆ ధర రూ. లక్షకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదనే చెబుతున్నారు. భారత్ సహా ప్రపంచంలోని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించారు. దీంతో బంగారం ధర ఆకాశానంటుతోందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు ఒక రూపాయి పెరిగి 1 గ్రాము రూ. 8,561 కాగా 10 గ్రాముల ధర రూ. 85,610గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు గ్రాముకు ఒక రూపాయి పెరిగి. ఒక గ్రాము రూ. 9,339 కాగా 10 గ్రాముల ధర రూ. 93,390గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..కోల్‌కతా- రూ. 85,610, రూ.93,390 చెన్నై- రూ. 85,610, రూ.93,390బెంగళూరు- రూ. 85,610, రూ.93,390పుణె- రూ. 85,610, రూ.93,390అహ్మదాబాద్- రూ. 85,660, రూ.93,440భోపాల్- రూ. 85,660, రూ.93,440కోయంబత్తూర్- రూ. 85,610, రూ.93,390పట్నా- రూ. 85,660, రూ.93,440సూరత్- రూ. 85,660, రూ.93,440పుదుచ్చెరి- రూ. 85,610, రూ.93,390వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..హైదరాబాద్‌లో కేజీ వెండి రూ. 200 తగ్గి... రూ. 1,11,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండికి రూ.1,02,900గా ఉంది. ఆర్థిక రాజధాని ముంబైలో కిలో వెండి రూ.1,02,900 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడలో కేజీ ధర రూ.1,11,900గా ఉంది.

# ఎస్ఆర్‌హెచ్‌పై ఇంత ద్వేషం అవసరమా.. ఇది కరెక్ట్ కాదు అయ్యర్



ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఏదీ కలిసి రావడం లేదు. వరుసగా మూడో ఓటమిని మూటగట్టుకుంది కమిన్స్ సేన. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా నిన్న జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 80 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైంది ఆరెంజ్ ఆర్మీ. దీంతో ఒక్కసారిగా పాయింట్స్ టేబుల్‌లో ఆఖరి స్థానానికి పడిపోయింది. ఇదే అదనుగా ఎస్ఆర్‌హెచ్‌పై విమర్శలు ఊపందుకున్నాయి. 300 కొడతాం అన్నారు.. 120కే పరిమితమయ్యారు అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. కేకేఆర్ వైస్ కెప్టెన్ వెంకటేశ్ అయ్యర్ కూడా ఈ కోవలోకి చేరాడు. అతడు ఏమన్నాడో ఇప్పుడు చూద్దాం..మేం మాటలు చెప్పం..300 కొడతాం, 250 బాదేస్తాం అంటూ మాటలు చెప్పే జట్టు తమది కాదంటూ సన్‌రైజర్స్‌పై ఇన్‌డైరెక్ట్‌గా సెటైర్స్ వేశాడు వెంకీ అయ్యర్. కొడితే 250 పరుగులు లేదంటే 120కే ఆలౌట్ అవడం కూడా తమ స్టైల్ కాదంటూ కమిన్స్ సేనపై వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. ప్రతి బాల్‌ను సిక్స్ కొట్టడం అగ్రెషన్ అనిపించుకోదని స్పష్టం చేశాడు. పిచ్, కండీషన్స్‌ను అర్థం చేసుకోవడం.. పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకోవడమే రియల్ అగ్రెషన్ అనిపించుకుంటుందని పేర్కొన్నాడు.అయ్యర్.. అది మర్చిపోయావా..వెంకీ అయ్యర్‌పై సన్‌రైజర్స్ ఫ్యాన్స్ సీరియస్ అవుతున్నారు. నిన్నటి మ్యాచ్‌లో 60 పరుగులు చేసినంత మాత్రాన కాటేరమ్మ కొడుకుల గురించి కామెంట్ చేస్తావా అని ఫైర్ అవుతున్నారు. ముంబై మీద గత మ్యాచ్‌లో ఓడిపోయారుగా.. అప్పుడు ఎక్కడికి వెళ్లింది నీ అగ్రెషన్ అని చురకలు అంటిస్తున్నారు. వాంఖడేలో ఏం జరిగిందో మర్చిపోయావా అని సెటైర్స్ వేస్తున్నారు. ఇలాంటోడికి కెప్టెన్సీ ఇస్తే.. కేకేఆర్ ఖేల్‌ఖతం అని అంటున్నారు. మొత్తానికి అయ్యర్ వ్యాఖ్యలతో కేకేఆర్ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్ రైవల్రీ నెక్స్ట్ లెవల్‌కు చేరుకుందనే చెప్పాలి.

# ముంబైపై రోహిత్ సంచలన వ్యాఖ్యలు..

ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి చిక్కుల్లో పడ్డాడు. ముంబై జట్టు గురించి అతడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. లక్నో సూపర్ జియాంట్స్ మెంటార్ జహీర్ ఖాన్‌తో కలసి హిట్‌మ్యాన్ ముచ్చటిస్తున్న చాట్ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ఇందులో వీళ్లిద్దరితో పాటు ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషబ్ పంత్ కూడా ఉన్నాడు. అసలు ఏం జరిగింది.. జహీర్‌తో రోహిత్ ఏం అన్నాడు.. అనేది ఇప్పుడు చూద్దాం..జహీర్‌తో కలసి..ముంబై-లక్నో మధ్య ఇవాళ కీలక మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రెండు జట్ల ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్స్‌లో చెమటలు చిందించారు. ఈ తరుణంలోనే జహీర్-రోహిత్ ఒకరికొకరు తారసపడ్డారు. వాళ్లు కొద్దిసేపు ముచ్చటించారు. ఈ క్రమంలోనే జహీర్‌తో హిట్‌మ్యాన్ మాట్లాడుతూ.. చేయాల్సినప్పుడు అన్నీ చేశానని, ఇప్పుడు తాను ఏమీ చేయాల్సిన అవసరం లేదన్నాడు. అలా అన్న వెంటనే వెనుక నుంచి రిషబ్ పంత్ ఒక్కసారిగా వచ్చి అతడ్ని గట్టిగా హగ్ చేసుకున్నాడు.



కోపం తగ్గలేదా..ముంబై కెప్టెన్సీ, టీమ్ ప్రదర్శనను ఉద్దేశించే రోహిత్ పైవ్యాఖ్యలు చేశాడని నెటిజన్స్ అంటున్నారు. సారథ్య బాధ్యతలు లేవు కాబట్టి ఇక తనకు సంబంధం లేదని, బ్యాటింగ్ ఒక్కటే తన పని అనేలా హిట్‌మ్యాన్ వ్యాఖ్యలు ఉన్నాయని చెబుతున్నారు. ఎంఐ టీమ్ మేనేజ్‌మెంట్ విషయంలో రోహిత్ కోపం ఇంకా తగ్గలేదని, కెప్టెన్సీ నుంచి తనను తీసేసిన తీరుపై అతడు ఇంకా ఆగ్రహంతోనే ఉన్నాడని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, గత ఐపీఎల్ టైమ్‌లో అప్పటి కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌తో రోహిత్ సంభాషించిన వీడియో కూడా వైరల్ అయింది. ఇదే నాకు లాస్ట్ అని హిట్‌మ్యాన్ అనడంతో ఎంఐతో తెగదెంపులు చేసుకొని.. కొత్త ఫ్రాంచైజీలోకి అతడు అడుగు పెడతాడని అంతా భావించారు. కానీ ముంబైలోనే కంటిన్యూ అవుతున్నాడు. అంతా బాగుందని అనుకునేలోపు తాజా వీడియోతో మళ్లీ లేనిపోని సందేహాలకు చాన్స్ ఇచ్చినట్లయింది.

# పంతం నెరవేర్చుకున్న బీసీసీఐ.. లీగ్ నుంచే పంపించేశారు



ప్రస్తుత క్రికెటలో భారత క్రికెట్ బోర్డుతో పెట్టుకోవాలంటే అంతా భయపడతారు. అత్యంత శక్తిమంతమైన బీసీసీఐ అంటే అందరికీ హడల్. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లోనూ మన బోర్డు ఏం చెబితే అదే ఫైనల్ అని అంటుంటారు. అలాంటి బీసీసీఐపై ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసి ఇరుకున పడ్డాడు సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న ఈ స్పీడ్‌స్టర్.. చిన్న తప్పుతో ఏకంగా క్యాష్ రిచ్ లీగ్ నుంచి తప్పుకున్నాడు. మరి.. తప్పు ఎవరిది.. రబాడను ప్లాన్ చేసి పంపించేశారా.. అసలేం జరిగింది.. అనేది ఇప్పుడు చూద్దాం..ప్రశ్నించిన పాపానికి..ఈ ఐపీఎల్ ఆరంభంలో అన్నీ ఫ్లాట్ పిచ్‌లే దర్శనమిచ్చాయి. మొదట్లో దాదాపుగా ప్రతి మ్యాచ్‌లో 200 పైచిలుకు స్కోర్లు నమోదయ్యాయి. దీంతో జీటీకి ఆడుతున్న రబాడ సీరియస్ అయ్యాడు. ఇది క్రికెట్ కాదని, బ్యాటర్ల గేమ్‌గా పేరు మార్చాలని సెటైర్ వేశాడు. బంతికి, బ్యాట్‌కు మధ్య సమతూకం లేకపోవడం కరెక్ట్ కాదని.. ఇలాగేనా టోర్నీని నిర్వహించేది అంటూ విమర్శించాడు. దీంతో ఆ తర్వాతి మ్యాచ్‌లో అతడ్ని జీటీ ఆడించలేదు. అక్కడితో ఆగలేదు. నెక్స్ట్ డే రబాడ స్వదేశానికి పయనమయ్యాడని, పర్సనల్ రీజన్స్ వల్ల అతడు టోర్నీ నుంచి వైదొలిగాడని స్పష్టం చేసింది.ఆ కోపంతోనే..స్వదేశానికి వెళ్లిపోయిన రబాడ తిరిగి ఎప్పుడు వస్తాడు.. అసలు వస్తాడా లేదా.. అనేది గుజరాత్ టీమ్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇవ్వలేదు. రబాడ గనుక తిరిగి రాకపోతే అతడి స్థానంలో సౌతాఫ్రికాకు చెందిన గెరాల్డ్ కొయెట్జీ లేదా ఆఫ్ఘానిస్థాన్ ఆల్‌రౌండర్ కరీం జనత్‌లో ఒకరి మీద జీటీ ఆధారపడొచ్చు. కాగా, పిచ్‌లపై విమర్శలు చేసినందువల్లే అతడ్ని టార్గెట్ చేసి మరీ బీసీసీఐ ఇంటికి పంపించిందని సోషల్ మీడియాలో పుకార్లు వస్తున్నాయి. ప్రశ్నించిన పాపానికి టీమ్‌కు దూరం చేయడమే గాక.. ఏకంగా టోర్నీ నుంచి వైదొలిగేలా చేశారని రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ఇందులో ఎంత నిజం ఉందో రబాడ లేదా జీటీ మేనేజ్‌మెంట్ నుంచి క్లారిటీ వస్తే గానీ చెప్పలేం.

# అదే మా కొంపముంచింది.. ఓటమిపై కమిన్స్ కామెంట్స్




ఐపీఎల్ లాస్ట్ ఇయర్ రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి పేలవంగా ఆడుతోంది. ఆ టీమ్ ఫ్లాప్ షో నడుస్తోంది. వరుసగా మూడో ఓటమిని మూటగట్టుకుంది ఆరెంజ్ ఆర్మీ. తాజా సీజన్ మొదటి మ్యాచ్‌లో నెగ్గిన కమిన్స్ సేన.. ఆ తర్వాత హ్యాట్రిక్ ఓటములతో పాయింట్స్ టేబుల్‌లో చివరి స్థానానికి పడిపోయింది. అన్ని మ్యాచులు ఒకెత్తయితే నిన్న కేకేఆర్ చేతిలో ఓడిన తీరు మరొకెత్తు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్నింటా దారుణ ప్రదర్శనతో భారీ మూల్యం చెల్లించుకుంది సన్‌రైజర్స్.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లో నవీన్ చంద్ర



నవీన్ చంద్ర హీరోగా నటించిన '28 డిగ్రీస్ సెల్సియస్' మూవీ ఎట్టకేలకు శుక్రవారం జనం ముందుకు వచ్చింది. 'పొలిమేర' ఫేమ్ డాక్టర్ అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన ఈ సినిమా ఆయనకు డెబ్యూ ప్రాజెక్ట్. కరోనా కారణంగా విడుదలకు నోచుకోని '28 డిగ్రీస్ సెల్సియస్' సినిమాను మొత్తానికీ విడుదల చేశారు. విశేషం ఏప్రిల్ 4న ఈ సినిమా విడుదలైతే, నవీన్ చంద్ర సోలో హీరోగా నటించిన మరో మూవీ 'లెవెన్' మే 16న రిలీజ్ కాబోతోంది.'లెవెన్' చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. సుందర్ సి శిష్యుడు లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించిన 'లెవెన్' అనే ఈ రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లో శ్రుతీహా సన్ ఆండ్రియా జెరెమియా పాటలు పాడటం విశేషం. ఈ సినిమాకు డి. ఇమ్మాన్ సంగీతం అందించారు. గతం లో 'సిల నెరంగళల్ సిలి మణిధర్గళ్' చిత్రంలో నటించిన రే యా హరి ఇందులో హీరోయిన్ గా చేసింది.

# నిర్మాత కార్యాలయంలో ఈడీ సోదాలు



మోహన్ లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన 'ఎల్ 2: ఎంపురాన్' మూవీలో ఓ సీన్ ఉంది. జాతీయ పార్టీకి వ్యతిరేకంగా గళం విప్పే కేరళ మాజీ ముఖ్యమంత్రి కుమార్తె... తన నిర్ణయం కారణంగా కేంద్రం తనపై ఈడీ తో కేసులు పెట్టించే అవకాశం ఉందని చెబుతుంది. ఒక వేళ తనను అధికారులు అవినీతి ఆరోపణలతో అరెస్ట్ చేస్తే తనకు మద్దత్తుగా నిలవమని పార్టీ నాయకలును కోరుతుంది. చెప్పినట్టుగానే ఈడీ అధికారులు ఆమెను అరెస్ట్ చేస్తారు. ఆ అరెస్ట్ ను రాజకీయ ప్రయోజనాలకు ఆమె ఉపయోగించుకుంటుంది. కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడితే... ఈడీ దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుందనేది ఇవాళ ప్రతిపక్షానికి చెందిన చాలా మంది చేసే ఆరోపణ.చిత్రం ఏమంటే... సరిగ్గా 'ఎంపురాన్' సినిమా నిర్మాత గోకులం గోపాలన్ విషయంలో అదే జరిగింది. ఈ సినిమాపై పలు వివాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో మోహన్ లాల్ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పాడు. చిత్ర రచయిత దీనిపై తాను స్పందించాల్సిన అవసరం లేదని చేతులు దులుపుకున్నాడు. చిత్ర దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ పెదవి విప్పలేదు కానీ అతని తరపున తల్లి పత్రికా ప్రకటన ఇస్తూ... తన కొడుకును బలి పశువును చేస్తున్నారని, చిత్ర నిర్మాతలకు, మోహన్ లాల్ కు అన్నీ ముందే తెలుసు అని స్పష్టం చేసింది. ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెడుతూ, చిత్ర బృందమే సినిమాను రీ-సెన్సార్ కు పంపింది. టైటిల్ కార్డ్స్ లో ఉన్న బీజేపీ ఎంపీ సురేష్ గోపీ పేరును తొలగించింది. కొన్ని వివాదాస్పద అంశాలను మూడు నిమిషాల పాటు ఎడిట్ చేసింది. కొన్ని అభ్యంతరకర పదాలను మ్యూట్ చేసింది. ఆ తర్వాత మరోసారి సినిమాను జనంలోకి తీసుకొచ్చింది. అయితే సినిమాలో చూపించిన మాదిరిగానే కేంద్రం 'ఎంపురాన్' మేకర్స్ పై కక్ష కట్టిందని కొందరు ఆరోపిస్తున్నారు.శుక్రవారం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు 'ఎంపురాన్' నిర్మాత గోకులమ్ గోపాలన్ ఆఫీస్ లో సోదాలు చేశారు. కేరళ లోనూ, చెన్నయ్ లోని కోడంబాకం కార్యాలయాలలో సోదాలు నిర్వహించారు. దాంతో కేంద్రం కక్ష గట్టి గోకులం గోపాలన్ ఆఫీసులపై ఈడీని ఉసిగొల్పిందని కొందరు ఆరోపిస్తున్నారు. నిజానికి చిట్ ఫండ్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న గోకులమ్ గోపాల్ పై కొన్నేళ్ళుగా ఈడీ అధికారులు నిఘా పెట్టారు. రెండేళ్ళ క్రితం కూడా పన్నులు ఎగ్గొట్టిన కేసులో గోకులం గోపాలన్ ను కొచ్చి కార్యాలయంలో ఈడీ అధికారులు విచారించారు. అయితే ఇప్పుడు విదేశీ నిధులను సేకరించారనే ఆరోపణలు వచ్చి సోదాలు నిర్వహించినట్టు తెలుస్తోంది. అసలు విషయానికి వస్తే... 'ఎల్ 2: ఎంపురాన్' సినిమాను లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. అయితే ఈ సంస్థ అధినేత సుభాస్కరన్ గతకూడా సక్సెస్ కాలేదు.

# శారీ మూవీ రివ్యూ



కొంతకాలంగా పొలిటికల్ కామెంట్స్ కు, పొలిటికల్ మూవీస్ కు పరిమితమైన రామ్ గోపాల్ వర్మ కాస్తంత టర్న్ తీసుకుని ఎరోటిక్ సైకలాజికల్ థ్రిల్లర్ గా 'శారీ' మూవీని తెరకెక్కించారు. ఈ సినిమాకు ఆయన మూలకథను అందించడంతో పాటు నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించారు. వర్మ శిష్యుడు గిరి కృష్ణ కమల్ దీనిని డైరెక్ట్ చేశాడు. ఓ మలయాళ భామ చీరకట్టులో ఉన్న రీల్స్ చూసి... టెంప్ట్ అయిన వర్మ ఆమెతో ఈ 'శారీ' మూవీ తీశాడు. చిత్రం ఏమంటే... తన చిత్రాల ద్వారా సందేశాలను ఇవ్వడానికి అస్సలు ఇష్టపడి ఆర్జీవీ ఈ సినిమాతో మాత్రం సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, దాని కారణంగా జరిగే కీడును గుర్తెరగాలని చెప్పే ప్రయత్నం చేశాడు.వర్మ సినిమాలు అంటే గతంలో కాస్తంత కథ, ఆసక్తిని కలిగించే కథనం ఉండేవి. ఆయన మేకింగ్ స్టైల్ కు ఇన్ స్పైర్ అయిన కుర్రాళ్ళు చాలామంది దర్శకులుగానూ మారారు. అయితే కొన్నేళ్ళుగా వర్మ కథను తీసి పక్కన పడేసి... తన మనసులోని భావాలను సీన్ వైజ్ పేర్చుకుంటూ పోతున్నారు. 'శారీ' కూడా ఆ కేటగిరికి చెందిన మూవీనే. నిజం చెప్పాలంటే... ఇందులో అసలు చెప్పుకోదగ్గ కథే లేదు! చీరకట్టుకోవడం అంటే ఇష్టమైన ఆరాధ్య అనే అమ్మాయి ఎప్పుడు బయటకు వెళ్ళినా శారీలోనే వెళుతుంది. ఒకానొక సమయంలో అందమైన చీరలో ఆమెను చూసిన ఫోటోగ్రాఫర్ కిట్టు ఆమెతో ప్రేమలో పడతాడు. సోషల్ మీడియా ద్వారా పరిచయం చేసుకుని, ఆమెతో ఫోటో షూట్ చేస్తానని చెబుతాడు. ఆరాధ్య రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని ఇష్టపడని ఆమె అన్నయ్య రాజ్ (సాహిల్ సంభవాల్) తరచూ హెచ్చరిస్తూ ఉంటాడు. కిట్టు కోరిక మేరకు ఆరాధ్య ఫోటో షూట్ కు అంగీకరిస్తుంది. అయితే కిట్టు చూపుల్లోని కామాన్ని గమనించిన రాజ్ అతనికి వార్నింగ్ ఇస్తాడు. తనకు ఆరాధ్యకు మధ్య రాజ్ అడ్డుగా నిలబడడాన్ని కిట్టు తట్టుకోలేకపోతాడు. సైకోగా మారిపోయి.... రాజ్ ను హతమార్చాలనుకుంటాడు. ఆరాధ్య కోసం పిచ్చివాడిగా మారిపోయిన కిట్టు ఏం చేశాడు? అతని విపరీత ధోరణికి ఆరాధ్య అట్టుకట్ట వేయగలిందా? అందంగా చీర కట్టుకోవాలనే తన కోరిక కారణంగా ఎదురైన ఇబ్బందుల్ని ఆమె ఎలా ఎదుర్కొంది? అనేది మిగతా కథ.ఎలా ఉందంటే...రెండు గంటల ఇరవై నిమిషాల లేవు.

## విశ్వంభరతో ప్రవీణ్ కల నెరవేరింది



తెలుగు సినిమా ఇండస్ట్రి లో ఈ తరం నటులు, దర్శకులు, టెక్నిషియన్స్ లలో చాలా శాతం మంది అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి అనటం లొ అతిశయొక్తి లేదు. దిల్ రాజు నిర్మించిన కొత్తబంగారులొకం చిత్రం నుండి కొత్త టాలెంట్ ఆర్టిస్ట్ గా ప్రవీణ్ తన నట జీవితాన్ని మెదలుపెట్టారు.. ఆ చిత్రం తరువాత చాలా చిత్రాల్లొ గొదారి స్లాంగ్ తొ కామెడి చేసి తెలుగు ప్రేక్షకుల్ని అలరించాడు. దర్శకుడు మారుతి దర్శకత్వం లొ ప్రేమ కథా చిత్రమ్ లొ మరొక్క సారి ప్రేక్షకుల్ని తన నటనతొ తన టైమింగ్ కామెడి తొ నవ్వించాడు. అంతేకాదు దాదాపు ప్రతి చిత్రం విభిన్న పాత్రలు చేసి ప్రేక్షకుల్ని మెప్పించాడు.ప్రవీణ్ స్వతహాగా మెగాస్టార్ అభిమాని, కాని మెగాస్టార్ తో ఖైదీ నెంబర్ 150, వాల్తేరు వీరయ్య లో నటించిన ఆశించినంత స్కీన్ స్పేస్ రాలేదు.. ఎవరు ఊహించని విధంగా విశ్వంభర చిత్రం లో .. దాదాపు మెగాస్టార్ తొ ఎక్కువ స్కీన్ స్పేస్ పంచుకుని అవకాశం దక్కింది. దానికి ప్రవీణ్ ఆనందానికి అవధులు లేవు. అంతేకాదు మెగాస్టార్ తొ తన అభిమాన ముచ్చట్లు షాట్ గ్యాప్ లొ పంచుకున్నాడని ఆయనతొ యాక్ట్ చేయడం అంటే అది తన అదృష్టం గా భావిస్తున్నానని తెలిపాడు.

# నాని హిట్ 3 లో తమిళ్ స్టార్ హీరో.. డైరెక్టర్ ఎమోషనల్ పోస్ట్




నేచురల్ స్టార్ నాని.. ఓ పక్క హీరోగా.. మరో పక్క నిర్మాతగా ఫుల్ జోష్ లో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ 3 థర్డ్ కేస్ మూవీలో నటిస్తూ, నిర్మిస్తున్నాడు నాని. ఈ చిత్రంలో హీరోయిన్ గా కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి నానికి జోడీగా నటించింది. మే 1 న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కాబోతున్న ఈ చిత్రం పై భారీ ఆశలే పెట్టుకున్నాడు నాని.ఇప్పటికే రిలీజ్ అయిన హిట్ 3 టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ అయిన సాంగ్స్, టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ గమనిస్తే.. శ్రీనగర్ నేపథ్యంలో జరిగే ఈ కథలో ఒకేలా వరుస హత్యలు జరుగుతుండడం ఆ కేసును అర్జున్ సర్కార్‌కు అప్పగించడం చూడవచ్చు. యాక్షన్ ఎంటర్టైనర్ గా వచ్చిన హిట్ 3 ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరించింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్ గా మారాడనే కామెంట్స్ వినిపించాయి. అలానే ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందిస్తున్నారు. రీసెంట్ గానే ఒక మెలోడీ సాంగ్ రిలీజ్ అవ్వగా మంచి రెస్పాన్స్ లభిస్తోంది. హీరోగా దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ హిట్లు అందుకున్నాడు. అలానే నిర్మాతగా కూడా రీసెంట్ గానే 'కోర్'టు సినిమాని రిలీజ్ చేసి బ్లాక్ బస్టర్ హిట్ సాధించాడు. దీంతో ఇన్నాళ్లు లవ్ స్టోరీస్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సినిమాలు చేసిన నాని దసరాతో రూట్ మార్చి.. సరిపోదా శనివారం చిత్రంతో కంటిన్యూ చేశాడు. హిట్ సినిమాతో విజయ పరంపర కొనసాగించాలని కోరుకుంటున్నారు. ఇక ప్రస్తుతం హిట్ 3 సినిమాకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ టాలీవుడ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతుంది.ఈ సినిమాలో నానితో పాటు మరొక స్టార్ హీరో కూడా నటిస్తున్నాడని టాక్ నడుస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ ఈ చిత్రంలో ముఖ్య పాత్రలో నటించబోతున్నారని గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అటు కార్తీకి కూడా తమిళంతో పాటు టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. త్వరలోనే అందుకు సంబంధించి రానుందని భావిస్తున్నారు.

## అజ్ఞాతవాసి ట్రెండింగ్ లో ఎందుకంటే

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన మూడో చిత్రం 'అజ్ఞాతవాసి' బాక్సాఫీస్ బరిలో దారణంగా ఫెయిల్ అయ్యింది. పవన్ కళ్యాణ్‌తో దానికి ముందు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేసిన 'జల్సా' 'అత్తారింటికి దారేది' సినిమాలు గ్రాండ్ సక్సెస్ ను అందుకోవడంతో సహజంగానే 'అజ్ఞాతవాసి' మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. కానీ 2018లో వచ్చిన ఈ సినిమా పరాజయం పాలైంది. దాంతో పవన్ కళ్యాణ్ మరో మూడేళ్ళకు గానీ 'వకీల్ సాబ్' చేయలేదు. ఈ మధ్యలో తన దృష్టి జనసేన కార్యకలాపాలపై పెట్టాడు. పవన్ కు అంతగా షాక్ ఇచ్చిన ఈ సినిమా పేరు ఈ మధ్య సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతూ వచ్చింది.గతంలో విడుదలై పరాజయం పాలైన సినిమాలను సైతం ఇప్పుడు రీ-రిలీజ్ చేసి... మరోసారి తమ అదృష్టాన్ని మేకర్స్ పరీక్షించుకుంటున్నారు. దాంతో అప్పటి 'అజ్ఞాతవాసి' మరోసారి వస్తోందేమో అని పవన్ కళ్యాణ్ అభిమానులు భావించారు. అజ్ఞాతవాసి హ్యాష్ ట్యాగ్ కనిపించగానే దానిని వైరల్ చేసేశారు. కానీ విషయం ఏమిటంటే... ఇప్పుడు



'అజ్ఞాతవాసి' పేరుతో ట్రెండింగ్ అవుతున్న వార్త పవన్ కళ్యాణ్ సినిమాకు సంబంధించింది కాదు. అది ఓ కన్నడ సినిమా పేరు. కన్నడలోనూ 'అజ్ఞాతవాసి' పేరుతో ఓ సినిమా రూపుదిద్దుకుంటోంది. దానికి సంబంధించిన ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మూవీని జనార్దన్ చిక్కన్న డైరెక్ట్ చేశారు. రంగయాన రఘు, శరత్ లోహితాస్య, సిద్ధు మూలిమణి ఇందులో కీ-రోల్స్ ప్లే చేశారు. ఈ సినిమా ఏప్రిల్ 11న జనం ముందుకు రాబోతోంది. ఈ 'అజ్ఞాతవాసి' మూవీ పేరును సోషల్ మీడియాలో చూసి, చాలామంది పవన్ కళ్యాణ్ 'అజ్ఞాతవాసి'ని గుర్తు చేసుకున్నారు.

## ఆడపడుచుకు మెగా కోడలు అరుదైన కానుక

సెలబ్రిటీలు అకేషన్స్‌కు వెళ్లినప్పుడు ఖరీదైన గిఫ్టులు ఇవ్వడం కామన్. అయితే తీసుకున్నవారికి అన్ని గిఫ్టులు గుర్తుండవు. విలువలు, సంప్రదాయాలను ప్రతిబింబించేవి లేదా అరుదైన కానుకలు ఇచ్చినప్పుడే అవి ఎప్పటికీ గుర్తుండిపోతాయి. మెగా కోడలు ఉపాసన కామినేని సుస్మిత కొణిదెలకు ఇచ్చిన అలాంటి బహుమతి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.తాజాగా సుస్మిత కొణిదెలకు శ్రీరామ పాదాలు పుస్తకాన్ని గిఫ్ట్‌గా ఇచ్చి కూల్ మూమెంట్‌ను క్రియేట్ చేసింది. ఈ విషయాన్ని సుస్మిత సోషల్ మీడియాలో పంచుకుని.. చరణ్-ఉపాసనకు థ్యాంక్స్ చెప్పింది. గిఫ్ట్ మీ గురించి చాలా చెబుతోంది అంటూ పోస్ట్ చేసింది.రామ్ చరణ్ 40వ బర్త్‌డే సెలబ్రేషన్స్‌ని ఉపాసన ఫలక్‌నుమా ప్యాలెస్‌లో గ్రాండ్‌గా హోస్ట్ చేసింది. ఈ ఎపిక్ ఈవెంట్‌లోనే సుస్మితకు ఈ అరుదైన గిఫ్ట్ ఇచ్చినట్టు టాక్ నడుస్తోంది. క్లోజ్ ఫ్రెండ్స్, ఫ్యామిలీ మధ్య జరిగిన ఈ పార్టీ ఫుల్ లైవ్‌లీగా సాగింది. అయితే అన్నింటికంటే ఈ గిఫ్ట్ సీన్ అందరి దృష్టినీ ఆకర్షించింది. హై-ప్రొఫైల్ సెలబ్రిటీల మధ్య రెగ్యులర్ లగ్జరీ



గిఫ్టులు కాకుండా, ఆధ్యాత్మిక టచ్‌తో పర్సనల్ వైబ్ ఇచ్చే ఈ బహుమతి టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది. ఉపాసన సింపుల్‌గా ఇచ్చిన అవుతున్నారు.ఇక చేస్తున్నాడు.

# శ్రీవారి సేవలో పూజా హెగ్డే

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని టాలీవుడ్ స్టార్ నటి బుట్ట బొమ్మ పూజా హెగ్డే దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న నటికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు నటిని శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.అంతకుముందు పూజా హెగ్డే తిరుపతి జిల్లాలోని ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం శ్రీ కాళహస్తికి వెళ్లిన నటి.. అక్కడ రాహుకేతు పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. సినిమాల విషయానికి వస్తే.. పూజా ప్రస్తుతం దళపతి విజయ్‌తో జననాయగన్ సినిమాలో నటించడంతో పాటు సూర్య నటిస్తుంది.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861